మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manantionalistvoice.com
epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 122 | 29 ఆదివారం, మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

# మూసీని అడ్డుకుంటే శితాండవమే

ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ది చెబుతారు
మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్



**రంగారెడ్డి,మార్చి28నేషనలిస్ట్ వాయిస్**

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం.

# కంచె చేను మేసినట్లుగా ఉంది

మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా
నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోంది
మైనింగ్ వ్యవహారంలో హౌజ్ కమిటీకి హరీష్ రావు డిమాండ్
హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క



**హైదరాబాద్,మార్చి28నేషనలిస్ట్ వాయిస్**

అక్రమ మైనింగ్ ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. అక్మ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్స్టక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని వ్యాఖ్యలు చేశారు.

# బెంగాల్లో గెలిచాక ఢిల్లీలో పాగా వేస్తాం

## మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు



**కోల్‌కతా,మార్చి28నేషనలిస్ట్ వాయిస్**

:కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్లో శుక్రవారం రామనవమి శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఘర్షణలు చోటుచేసుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. పశ్చిమబెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే బీజేపీ దేశంలో అధికారం కోల్పోవడం ఖాయమని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని స్వాధీనం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్తానని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇళ్ల పైకి బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలందరినీ బయటకు గెంటేస్తారని మమత ఓటర్లను హెచ్చరించారు. తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటూ బీజేపీ నేతలు అన్ని హద్దులను దాటుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ ఆదేశాల మేరకే ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా 'సర్' ప్రక్రియ చేపట్టిందని ఆరోపించారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పావులా వాడుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల అక్కడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మమత ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారికి తమ ప్రభుత్వం గృహవసతితోపాటు రూ.10 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో గెలువగానే దేశంలోని ఇతర రాజకీయ పార్టీలతో కలిసి కేంద్రంలో బీజేపీని గద్దె దించుతానని హెచ్చరిక చేశారు.

# అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

నెయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమనాశ్రాయం
ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య
పశ్చిమాసియా యుద్ద ప్రభావం పడకుండా చర్యలు




**న్యూఢిల్లీ,మార్చి 28నేషనలిస్ట్ వాయిస్**

మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను.



# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం
ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడలను ప్రారంభించిన సిఎం

12 లో






# భద్రాచలంలో గవర్నర్ దంపతులు

- భద్రగిరి మార్ట్ ను ప్రారంభించిన శుక్లా



**భద్రాచలం,మార్చి 28నేషనలిస్ట్ వాయిస్**

భద్రాచలంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని పట్టాభిషేక మహోత్స వాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా దంపతులు తిలకించారు. బద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా సాగింది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు,గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

నియామకాల్లో తీరని జాప్యం
ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ అదే వైఖరి
అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్,మార్చి28నేషనలిస్ట్ వాయిస్**

పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు.



12 లో

# జర్నలిస్టుల సంక్షేమంలో ఎప్పుడూ ముందున్నా

గతంలో ఉమ్మడి ఎపిలో అనేక కార్యక్రమాలు చేపట్టా
వారికి ప్రాధాన్యక్రమంలో భూములు ఇస్తాను
సోషల్ మీడియా వ్యక్తిత్వ హననంపై ఆందోళన
ఐజెయూ సమవేశంలో సిఎం చంద్రబాబు

# కేసుల స్వత్వర పరిష్కారం కొరకు రాజీయే రాజమార్గం - జిల్లా జడ్జి శివకుమార్

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్** న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మెగా లోక్ అదాలతులను నిర్వహిస్తున్నట్లు, కేసుల సత్వర న్యాయం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్ అన్నారు . శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోకదాలత్ నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమా నికి జిల్లా జడ్జి శివ కుమార్ హాజరై మాట్లాతు కేసులను రాజీ రాజమార్గంగా పరిష్కరించేందుకు ఈ లోకదాలతులను ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా ఇరుపార్టీల వారు రాజీ అయి వారిపై కేసులు తొలగించు కోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకొనే 3840 క్రిమినల్, సివిల్ కేసుల గుర్తింమన్నారు. లోకదాలతులలో కేసులు రాజీ చేసుకునే వాటికి అప్పీలు చేసుకొనే అవకాశం ఉండదని, ఇరు పార్టీల కక్షిధారులకు టైమ్ సేవ్ అవుతుందన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ క్షణిక ఆవేశంతో ఇరు వర్గాల కక్షిదారులు వేసుకున్న క్రిమినల్ కేసులు రాజీ మార్గం ద్వారా ఈ లోక్ అదాలత్ లో స్వత్వర న్యాయం జరుగుతుందని , పోలీస్ శాఖ తరుపున గత లోక్ అదాలత్ సెటిల్ ఐన కేసుల సంఖ్య కంటే ఈ లోక్ అదాలత్ లో 40 శాతం అధిక కేసులను రాజీ మార్గం ద్వారా సెటిల్మెంట్ కు చేసుకొనే కేసులు ఈ లోక్ అదాలత్ లో పెట్టమని, దీనికి సహరించిన మా పోలీసుల అధికారులు



# ఎఫ్ ఎల్ ఎస్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారత విద్యా మంత్రిత్వ శాఖ, జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 30, 31 తేదీలో అన్ని రకాల యాజమాన్యాల నుండి ఎంపిక చేసిన 407 పాఠశాలల్లో 3వ తరగతి విద్యార్థులకు వారి తరగతికి సంబంధించిన సామర్థ్యాలు ఏ మేరకు సాధించారో తెలుసుకోవడానికి ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పరీక్షను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 20 పాఠశాలల్లో డైట్ కరీంనగర్ ఛాత్రోపాధ్యాయులతో ఈ పరీక్షను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ నెల 26 మరియు 28 తేదీల్లో డైట్ కరీంనగర్ ఛాత్రోపాధ్యాయులకు శిక్షణ అందించడం జరిగింది. ఈ పరీక్షను డిజిటల్ విధానంలో ట్యాబ్ లో నిర్వహించడం జరుగుతుంది. జగిత్యాల జిల్లా నుండి ఆరు, కరీంనగర్ జిల్లా నుండి ఎనిమిది, పెద్దపల్లి జిల్లా నుండి మూడు, సిరిసిల్ల జిల్లా నుండి ఒక పాఠశాల చొప్పున పాఠశాలలు ఎంపిక కావడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో కరీంనగర్ డైట్ ప్రిన్సిపాల్ మొండయ్య, ఉపన్యాసకులు మహేశ్వరరెడ్డి, కరీంనగర్ జిల్లా ఏఎంవో అశోక్ రెడ్డి, జగిత్యాల జిల్లా ఏఎంవో చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ లు శ్రీధర్, అభయ్ రాజ్, రవీందర్ లు పాల్గొన్నారు.



# స్త్రీనిధి రుణాల పంపిణీ, వసూళ్లలో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానం

**పెద్దపల్లి జిల్లా, మార్చి 28 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

స్త్రీనిధి రుణాల పంపిణీ వసూళ్లలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పురస్కారాలు సాధించింది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన స్త్రీనిధి 13వ సాధారణ సమావేశంలో ఈ అవార్డులు ప్రదానం చేశారు.పట్టణ పరిధిలో (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) రుణాల పంపిణీ, వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచినందుకు జిల్లా ప్రాజెక్టు సంచాలకురాలు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీకు ప్రతిభా పురస్కారం అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లో (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) స్త్రీనిధి కార్యక్రమాల విజయవంతమైన అమలుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి ఎం. కాళిందిని పురస్కారం అందుకున్నారు.అలాగే స్త్రీనిధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బి. రవీందర్‌కు, జిల్లా వ్యాప్తంగా స్త్రీనిధి కార్యకలాపాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రాంతీయ నిర్వాహకుడు ఆర్. దుర్గాప్రసాద్‌కు ప్రత్యేక పురస్కారాలు ప్రదానం చేశారు.జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో స్త్రీనిధి విభాగం మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ విజయానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీనిధి సిబ్బంది సమిష్టి కృషి కారణమని పేర్కొన్నారు.



# నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలుతో - సీఎంలో డిప్రెషన్ మొదలైంది

- ప్రధానిపై దిగజారి మాట్లాడుతున్నారు
- దక్షిణాది, ఉత్తరాది అంటూ ప్రాంతీయ విద్వేషాలు రగిలించాలనుకుంటున్నారు
- 6 గ్యారంటీలపై ద్రుష్టి మళ్లించేందుకు అనేక డ్రామాలాడుతున్నారు
- కాళేశ్వరం డిజైన్ లోపం బాధ్యత కేసీఆర్ దే
- కేసీఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు
- అందుకే కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం లేదు
- కవిత పార్టీని స్వాగతిస్తున్నాం...
- ప్రజల కోసం, పేదల కోసం పనిచేస్తేనే ఏ పార్టీకైనా గుర్తింపు
- సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్..

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

నియోజకవర్గాల పునర్విభజన, 33 శాతం మహిళా రిజర్వేషన్లను కేంద్రం అమలు చేసేందుకు సిద్దమవ్వడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో డిప్రెషన్ మొదలైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందుకే ప్రధానిపై దిగజారి మాట్లాడుతున్నారని, దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం డిజైన్ లోపానికి ప్రధాన బాధ్యత కేసీఆర్ దేనని చెప్పారు. అయినప్పటికీ కేసీఆర్ ను, కాళేశ్వరం అవినీతి పరులను రేవంత్ రెడ్డి సర్కార్ అరెస్ట్ చేయడం లేదని అన్నారు. కేసీఆర్ తో రేవంత్ రెడ్డి కుమ్మక్కవడంవల్లే కేసీఆర్ కుటుంబంసహా బీఆర్ఎస్ నేతల అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఈరోజు కరీంనగర్ లోని తన నివాసంలో సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి వాటి పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన పలు ప్రశ్నలకు బండి సంజయ్ బదులిచ్చారు...



## నియోజకవర్గాల పునర్విభజనపై....

నియోజకవర్గాల పునర్విభజన, 33 శాతం మహిళా రిజర్వేషన్లను కేంద్రం అమలు చేస్తుంటే....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్రెషన్ లోకి వెళుతున్నారు. ప్రధానమంత్రి స్థాయి వ్యక్తిపై దిగజారి మాట్లాడుతున్నారు. సీఎం భాషను చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకుంటోంది. ఓట్ల కోసం 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీలిస్తారు. అధికారంలోకి వచ్చాక గాడిద గుడ్డు చూపిస్తారు. లాగుల తొండలు విడుస్తానని అంటారు. ఇదేందని మేం మాట్లాడితే గుండు, బండి అని మాట్లాడతారే తప్ప ఆ హామీలను అమలు చేయాలనే సోయే ఉండదు.

## కవిత కొత్త పార్టీపై అడిగిన ప్రశ్నకు....

ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టుకోవచ్చు. స్వాగతిస్తాం. అయితే ప్రజల కోసం, పేదల కోసం ఏ పార్టీ పనిచేసినా ఆ పార్టీకే మనుగడ ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

## కాళేశ్వరం డిజైన్ లోపంపై....

కాళేశ్వరం డిజైన్ లోపానికి ప్రధాన కారకులు కేసీఆరే. ఎందుకంటే ఆయన ఇంజనీర్ అవతారమెత్తారు. అనేక వేషాలు వేసి డిజైన్లు తయారు చేశారు. కాబట్టి దీనికి ప్రధాన బాధ్యత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కాళేశ్వరం డిజైన్ కారకులను, అవినీతిపరులను అరెస్ట్ చేయడం లేదు. ఎందుకంటే కేసీఆర్ తో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు. అందుకే అవినీతికి పాల్పడినా, డిజైన్ లోనే లోపముందని తేల్చినా చర్యలు తీసుకోవడం లేదు. ఇదేమని అడిగితే కేంద్రంపై నెపం మోపి తప్పించుకోవాలని చూస్తున్నారు. సీబీఐకి పంపిన లేఖలోనూ పూర్తిస్థాయిలో వాస్తవాలు చెప్పలేదు.

## డీలిమిటేషన్ తో దక్షిణాదిరాష్ట్రాలకు అన్యాయంపై....

నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి జరిగే నష్టం ఏమిటో ఇప్పటి వరకు సీఎం చెప్పలేదు. ఏ ప్రాంతానికి అన్యాయం జరగదు. అన్ని రాష్ట్రాలకు 50 శాతం సీట్లు పెంచుతున్నప్పుడు దక్షిణాదికి అన్యాయం ఎట్లా జరుగుతుంది? 6 గ్యారంటీల అమలు చేయడం చేతగాక ప్రజల ద్రుష్టిని మళ్లించేందుకు ఈ డ్రామాలాడుతున్నరు. మహిళలకు నెలకు రూ.2500లు, వృద్దులకు రూ.4 వేల పెన్షన్, నిరుద్యోగులకు నిరుద్యోగ భ్రుతి, రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రైతు భరోసా, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, మహిళలకు తులం బంగారం, స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలి. ముందు వాటి సంగతి తేల్చిన తరువాత మాట్లాడాలి. అంతే తప్ప వాటిని అమలు చేయలేక రాష్ట్రాన్ని అప్పులు పాల్జేసి ప్రజలను దారి మళ్లించేందుకు ఉత్తరాది, దక్షిణాది అంటూ డ్రామాలాడుతున్నారు. రాష్ట్రాభివ్రుద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉంది. రాజకీయాలను పక్కనపెట్టి అభివ్రుద్ధిపైన, 6 గ్యారంటీల అమలుపైన ద్రుష్టి సారించాలని కోరుతున్నా.

# పాఠశాలను తనిఖీ చేసిన డివై ఈవో శ్యాంసుందర్

**తిరువూరు, నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థుల మధ్యాహ్నం భోజనం యందు ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీ వారు పలు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించాలని తిరువూరు డివైఈవో శ్యాంసుందర్ అన్నారు. శనివారం నాడు తిరువూరు ఎంపీపీ ఎస్( ఎన్ఎస్) పాఠశాలను డి వై ఈ ఓ శ్యాంసుందర్ తనిఖీ చేసి, విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని , నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో పాటు కలిసి మధ్యాహ్న భోజనాన్ని భోంచేశారు. అలాగే తిరువూరు ఎం ఆర్ సి లో చలివేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.




# హక్కుల పరిరక్షణలో ప్రశ్నించే స్వరం అవసరం

**పెద్దపల్లి జిల్లా, మార్చి 28 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**



సమాచార హక్కు చట్టం ప్రజలకు ఒక శక్తివంతమైన ఆయుధమని, భూకబ్జాలు, అవినీతి చర్యలు, ప్రజా ధన దుర్వినియోగంపై ప్రజలు నిర్భయంగా ప్రశ్నించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలు తమ హక్కుల కోసం నిలబడకపోతే ప్రజాస్వామ్యం బలహీనపడే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పెంపుతో నిరుద్యోగులు, నిరుపేదలకు ప్రత్యక్ష లాభం చేకూరడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, డబ్బుతో ఓట్లు కొనుగోలు చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ధన వినియోగంపై పారదర్శకత లోపిస్తున్నదని, పథకాల అమలులో అనర్హులకు లబ్ధి చేరుతున్నదని ఆరోపించారు.ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో సమర్పించే ఆస్తుల వివరాలపై ఎన్నికల అనంతరం స్వతంత్ర సంస్థల ద్వారా దర్యాప్తు జరపాలని, అక్రమాలు బయటపడితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఇచ్చే పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, ఆ నిధులను సంక్షేమ కార్యక్రమాలకు మళ్లించాలని సూచించారు.దేశవ్యాప్తంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని, వృద్ధులు, వికలాంగులకు నెలకు రూ.5000 పెన్షన్‌ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. నిరుద్యోగ, నిరుపేద కుటుంబ యజమాని మరణిస్తే రూ.5 లక్షల భీమా అమలు చేయడాన్ని అభినందిస్తూ, ఈ తరహా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు.అలాగే సంక్షేమ పథకాలలో అనర్హుల ఎంపికపై జిల్లా కలెక్టర్ ద్వారా సమగ్ర విచారణ జరిపి, తప్పుదారులు పట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించి, డబ్బుకు లోబడకుండా ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.త్వరలోనే న్యూఢిల్లీ లోని ఎన్నికల సంఘ అధికారులను కలిసి ప్రజా హక్కుల పరిరక్షణకు సంబంధించి పలు అంశాలపై వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

- లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాలి
- నుస్తులాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ప్రారంభించిన ఇండ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు సిద్ధమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులు తుమ్మనవేణ రజిత, కుంటు రాధతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ఇప్పటివరకు అయిన ఖర్చు, ప్రభుత్వం నుండి వచ్చిన బిల్లులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకొని పూర్తి లబ్ధి పొందాలని సూచించారు. ఈ సందర్భంగా హౌసింగ్, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించాలని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. మోడల్ గ్రామాలు, మొదటి మొదటి దఫాలో ఎంపికైన లబ్ధిదారుల ఇండ్లు నూరు శాతం పూర్తయ్యేలా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు సంచాలకులు శ్రీనివాస్, డి.ఈ వెంకటరమణ, ఏ.ఈ శ్రీజ, ఎంపీడీవో మల్హోత్రా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



# జర్నలిస్ట్ కుటుంబానికి ఎంపీడీవో పరామర్శ

**పల్లి జిల్లా, మార్చి 28 (నేషనలిస్ట్ వాయిస్**ూర్ మండలానికి చెందిన జర్నలిస్ట్ జిలుకర రమేష్ తండ్రి లింగయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు రమేష్ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.శనివారం కాల్వశ్రీరాంపూర్ ఎంపీడీవో రామ్మోహనచారి రమేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పి, మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో



# ప్రజా ప్రతినిధులారా మీరు ఆదర్శంగా నిలవండి

- మీ ఇండ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోండి
- ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించండి
- కోటి ఇండ్లల్లో సోలార్ వ్యవస్థ ఏర్పాటే మోదీ సర్కార్ లక్ష్యం
- సోలార్ ప్యానెల్ పై సబ్సిడీతోపాటు 80 శాతం లోన్ వస్తుంది
- పేదలకు సైతం భారం లేకుండా సోలార్ ను ఏర్పాటు చేసుకునే వీలుంది
- విద్యుత్ కొనే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- కరీంనగర్ లోని తన నివాసంపై సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకున్న కేంద్ర మంత్రి
- అధికారులతో కలిసి సోలార్ ప్యానెల్ ను పరిశీలించిన బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలోని వార్డు మెంబర్ మొదలు సర్పంచ్ దాకా, కౌన్సిలర్ మొదలు కార్పొరేటర్ దాకా ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి తమ తమ ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కోటి ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే మోదీ సర్కార్ లక్ష్యమన్నారు. అందుకోసం రూ.75 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ సోలార్ వ్యవస్థపై పూర్తిస్తాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన నివాసంపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఈరోజు ఉదయం టీజీరెడ్కో అధికారులు, డిస్ట్రిబ్యూటర్ తో కలిసి సోలార్ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు రూపొందించిన 'ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన" కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఏమన్నారంటే....

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు నా ఇంటిపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. నిత్యం ఈ దేశాన్ని కాపాడాలి. దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే మహానేత మోదీ. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం...ముఖ్యంగా చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందించాలనే అంత్యోదయ సిద్ధాంతంతో పనిచేస్తున్నారు. అందులో భాగంగానే దేశంలోని కోటి ఇండ్లపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యుత్ ను అందించాలనే లక్ష్యంతో "పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన" పథకాన్ని 2024 ఫిబ్రవరి 15న ప్రవేశపెట్టినం. ఈ సోలార్ ప్యానల్ ద్వారా ఒక్కో ఇంటికి నెలకు 300 యూనిట్లు వరకు ఉచితంగా విద్యుత్ ను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 75 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినం. తొలుత ప్రజాప్రతినిధులంతా తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని మోదీ పిలుపునిచ్చారు. కాబట్టి వార్డ్ మెంబర్ మొదలు సర్పంచ్ దాకా, కౌన్సిలర్ మొదలు కార్పొరేటర్ దాకా ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నా. సోలార్ వ్యవస్థపై అవగాహన కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమవుతోంది. ఎందుకంటే 2024లో ఈ పథకం ప్రవేశపెట్టినా ఇంతవరకు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటున 5 నుండి 7 వేల కుటుంబాలు సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకునేందుకు సరిపడా కేంద్రం నిధులు కేటాయించింది. అందుకే ప్రజలందరినీ కోరుతున్నా... ఒక్కో ఇంటిపై సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకుంటే... అందుకయ్యే వ్యయంలో 30 వేల నుండి 78 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తోంది. నా ఇంటి విద్యుత్ బిల్లులు ప్రతినెలా 25 నుండి రూ.30 వేలు ఖర్చు






వస్తోంది. ఈ సోలార్ ప్యానెల్ ఏర్పాటు ద్వారా ఇకపై బిల్లులు రూ.5 వేలలోపే వచ్చే అవకాశముంది. అందుకే ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ ను కొనుగోలు చేసే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలన్నది మోదీ ఆకాంక్ష. రైతులు, సామాన్య ప్రజలంతా ఈ సోలార్ వ్యవస్థను వాడుకుని కరెంట్ ను కొనే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలని కోరుతున్నా. పేద ప్రజలకు కూడా భారం కాకుండా సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకుంటే... 80 శాతం వరకు లోన్ వస్తుంది. అది కూడా వాయిదాల పద్దతిలో చెల్లించే అవకాశముంది. కాబట్టి ఏ మాత్రం భారం కాకుండా సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. అట్లాగే వ్యవసాయంలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించి ఆదాయాన్ని పెంచాలనే లక్ష్యంతో PM`KUSUM (ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా తెలంగాణలో 1800 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ు+--=జుణజూ సంస్థ లక్ష్యం పెట్టుకుంది. రైతులు, రైతు సంఘాలు, సహకార సంఘాలు, గ్రామ మండల సమాఖ్యలు ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఇప్పటి వరకు కరీంనగర్ లో 46, సిరిసిల్లలో 17 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. 63 ఆమోదం ఆమోదం పొందాయి. రైతులు తమ పొలాలకు అవసరానికి మించి అదనపు విద్యుత్ ను ఉత్పత్తి చేస్తే డిస్కంలకు విక్రయించి ఆదాయం కూడా పొందవచ్చు. పెద్ద ఎత్తున రైతులు ముందుకొచ్చి ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నా.

## ఏపీఆర్ లగ్జూరియా విల్లాస్‌లో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం పృథ్వీరాజ్ రూ.50,000 విరాళం

**పటాన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

పటాన్‌చెరు నియోజకవర్గం, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని ఏ పి ఆర్ లగ్జూరియా విల్లాస్‌లో శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి మరియు శ్రీశ్రీశ్రీ సీత సమేత కోదండ రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది.పృథ్వీరాజ్ రూ.50,000 విరాళం ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ గారు ఆలయానికి తన వంతు సహాయంగా రూ. 50,000 విరాళంగా అందజేశారు.ఆలయాలు సాంప్రదాయ పరిరక్షణకు కేంద్రబిందువులుపృథ్వీరాజ్ మాట్లాడుతూ, "మన భారతీయ సంస్కృతిలో ఆలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి, సాంప్రదాయ పరిరక్షణకు మరియు సామాజిక ఐక్యతకు కేంద్ర బిందువులుగా నిలుస్తాయి. ఇటువంటి పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆలయాలు ప్రజలలో ధార్మిక భావాలను పెంపొందించడమే కాకుండా, సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయి. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి నా సహకారం కొనసాగుతుంది. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలి" అని తెలిపారు.సన్మానం, కృతజ్ఞతలుఅనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాద్రి పృథ్వీరాజ్ కు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో బలరాజ్, సునీల్ మిట్టల్, కళ్యాణ్, మధు, వినోద్, సందీప్, ప్రభాకర్, దిలీప్, నర్సింగ్, నిర్మల్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, ఎం డి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## మరోసారి మానవత్వం చాటుకున్న శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా టీం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 28**

ఖమ్మం దానవాయిగూడెం గ్రామంలోని చామకూరి రాములు వయస్సు 78 అనేటువంటి వ్యక్తికి ప్రమాదవశాత్తు దెబ్బ తగిలి కాలు ఇన్ఫెక్షన్ కావటంతో కుడికాలు పూర్తిగా తీసివేశారు. ఆనాటి నుంచి ఎంతో వేదనతో బ్రతికీడుస్తున్న చామకూరి రాములు కి బాసటగా నిలుస్తూ శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ దరిపల్లి కిరణ్ మరియు టీం సభ్యుల చేత రాములు కి ట్రై సైకిల్ అందజేయడం జరిగినది. కూర్చున్న ప్రదేశం నుంచి కదలటానికి కష్టంగా ఉన్న తనకి సైకిల్ ని అందజేసి బ్రతుకుపై ఆశలు చిగురింప చేశారని రాములు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తిగుళ్ళ వెంకటరమణ డాక్టర్ దరిపల్లి కిరణ్ తో పాటు కానుగుల రాధాకృష్ణ, నాంపల్లి పాపారావు, మొగిలిచర్ల వెంకటేష్, కొలిచలం చిరంజీవి దరిపల్లి భాస్కర్, చాతరాజుపల్లి చందు, ఆవునూరి అశోక్, సోమనపల్లి శ్రీనివాస్ మరియు ప్రవీణ్ తో పాటుగా సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మానవత్వం తో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న టీం సభ్యులను చామకూరి రాములు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు .

జై శ్రీ శ్రీశ్రీ దక్షప్రజాపతి జై శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం





## పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

### నిర్వహించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 28.**

కొత్తగూడెం సింగరేణి :సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు.ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియల గురించి సమీక్షించి, ఉద్యోగులకు సంబందించిన టెర్మినల్ బెనెఫిట్స్ చెల్లింపులను సకాలం లో పూర్తి చేయాలని, ఉద్యోగుల సంక్షేమం కి సంబందించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్‌కు ఆశాల పిలుపు ఎక్కడిక్కడే పోలీసుల అరెస్ట్

**హైదరాబాద్,మార్చి28(నేషనలిస్ట్ వాయిస్)**

చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్‌టీయూ నేతలు, ఆశావర్కర్లు ముందస్తుగా అనుమతులు తీసుకున్నారు. కానీ ర్యాలీకి పర్మిషన్ ఇచ్చినట్లే ఇచ్చి బీఆర్‌టీయూ ఆశావర్కర్లను అక్రమంగా అరెస్టు చేసారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్; కార్యదర్శి మారయ్యను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. పోలీసుల తీరుపై ఆశావర్కర్లు, బీఆర్‌టీయూ నేతలు మండిపడుతున్నారు. ధర్నాకు అనుమతులు ఇచ్చిన తర్వాత ఎందుకు అరెస్టు చేస్తున్నారని పోలీసులను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవమిదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 28, పినపాక ప్రతినిధి.**

మణుగూరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పేరంటాల చెరువు వద్ద టీజీ ఎస్పీఎఫ్ బీటిపిఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ తెలంగాణక్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ డైరెక్టర్ జనరల్ టీజీ ఎస్పీఎఫ్ స్వాతి లక్రా ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని, పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని ఎల్లప్పుడూ కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా ఒకచోట చేర్చి సరైన విధంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.
ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువుల్లో కలవడం వల్ల ఆ నీటిని తాగే జీవులు అనారోగ్యానికి గురవుతున్నాయని, భూసారం కూడా దెబ్బతింటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామం, మండలం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ ప్రాంత దినదిన అభివృద్ధి కోసం గ్రామస్తులు, అధికారులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, చందు, సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ రమేష్ ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్లు సిబ్బంది, వార్డ్ నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# పీహెచ్‌సీలో ఆరోగ్య మహాశిబిరం...

నిజామాబాద్ జిల్లా సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా డీఎంహెచ్వో రాజశ్రీ పరిశీలించి వైద్య సదుపాయాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి సమస్యలు ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని, చిన్న అనారోగ్య లక్షణాలను కూడా విస్మరించకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ యొక్క ఆరోగ్య శిబిరంలో మా సిబ్బందికి మాకు సహకరించిన ఐ ఆర్ ఎస్ గోవింద్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ శిబిరంలో బాలల వైద్య నిపుణురాలు తేజస్విని, ప్రసూతి వైద్య నిపుణురాలు ఇందు, కంటి వైద్యురాలు అంబికా, దంత వైద్యుడు ప్రవీణ్, సాధారణ వైద్యురాలు డా. లక్ష్మి సేవలు అందించారు. రోగులను పరిశీలించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. మొత్తం 312 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, అందులో 122 మంది పురుషులు, 190 మంది మహిళలు ఉన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న 53 మందిని జిల్లా ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో గోవింద్ ఐఆర్ఎస్, మెడికల్ ఆఫీసర్లు అరవింద్, రమేష్, ఏఎన్ఎంలు,



ఆశా వర్కర్లు, డ్యూటీ డాక్టర్లు, సిరికొండ మండల ప్రజలు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని వైద్య సిబ్బంది తెలిపారు.

# ప్యాక్స్‌లో మహాసభ వ్యవసాయ సమస్యలపై చర్చలు...

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహాజన సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పీఏసీ చైర్మన్ ఎల్. లావణ్య, సెక్రటరీ ఎం. గిరిరాజ్ సమన్వయంతో నిర్వహించారు. సమావేశంలో సంఘం ఆర్థిక లావాదేవీలను సభ్యులకు వివరించారు. మొత్తం ఆదాయం రూ. 7,55,90,637 కాగా, వ్యయాలు రూ. 7,56,21,459గా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత నగదు నిల్వ రూ. 45,345గా ఉండగా, మిగులు రూ. 14,523గా ఉందని వెల్లడించారు. సంఘం ఆర్థిక స్థితిగతులపై సభ్యులకు స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా యూరియా ఎరువుల సరఫరా నిరంతరం ఉండాలని, జీలుగు విత్తనాలు సకాలంలో అందించాలని, కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని కోరారు. రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. సభలో రైతులు, సభ్యులు చురుకుగా పాల్గొని సంఘం అభివృద్ధికి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమం సాఫీగా కొనసాగి విజయవంతమైందని ఉన్నారు.



# చెట్లను నేలకూల్చిన సర్పంచ్...





**మండలంలోని అధికారులకు గ్రామంలో ఉన్న అధికారులకు సర్పంచ్ చేస్తున్న నిర్వాకం కనిపించడం లేదా పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని తుంగలో తొక్కి చెట్లను తొలగించడం ఏంటి ?**



నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని గోనుగోప్పుల గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే అధికారులు అవే పచ్చని చెట్లని ఉన్నత పాఠశాలలోని ఆట స్థలంలో పెంచినటువంటి బడి పిల్లలు ఒక్కొక్క చెట్టును ఎంచుకొని నీరు పోసి పెంచిన చెట్లను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అయినటువంటి వ్యక్తి వందలాది చెట్లను జె,సి,బి సహాయంతో తొలగించడం జరిగింది. సర్పంచికి వత్తాసు పలికిన గ్రామ సెక్రటరీ మరియు గ్రామ ఉపాధి హామీ అధికారులు ఎంపీడీవో మరియు ఎమ్మార్వో ఫారెస్ట్ అధికారులు చెట్లను తొలగించడం పట్ల పిల్లలకు నీడ లేక ఎండలో ఆడుకునే దుస్థితి నెలకొంది ఇకనైనా అధికారులు పర్యవేక్షించి ఇన్ని రోజులు గడిచిన వీరిపై చర్యలు తీసుకోలేదు కానీ ఇకనైనా సర్పంచి పై గ్రామంలో ఉన్న అధికారులపై మండలాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటారా ? లేదా అనేది వేచి చూడాలి చెట్లను పెంచాల్సిన చోట తుంచడమేంటి రక్షించాల్సిన వాడే బక్షిస్తుంటే మేము ఎవరికీ చెప్పుకోవాలని ఇక్కడ గ్రామ ప్రజలు అంటున్నారు.

# పరామర్శించిన ఏలేటి మల్లికార్జున్ రెడ్డి...

బాల్కొండ మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు కిసాన్ మోర్చా జిల్లాకార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య తల్లి నిన్న మరణించడం వలన విషయం తెలుసుకున్న బీజేపీ బాల్కొండ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఈరోజు వాళ్ళ ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బాల్కొండ మండల అధ్యక్షులు అంబటి నవీన్, జిల్లాప్రధానకార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, కమ్మర్ పల్లి మండలం అధ్యక్షులు రమేష్ రెడ్డి, వార్డు మెంబర్ ఉట్నూర్ రాంకిషన్, మాజీ ఉపసర్పంచ్ సుంకం శ్రీనివాస్, బీజేపీ నాయకులు తోపారం అశోక్, అడువాల నరేందర్, బండారి గంగాధర్ బీజేపీ నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన శ్రీరామ నవమి వేడుకలు...

**ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మార్చ్ 28 :**

ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో మూడు రోజులపాటు ఆడంబరంగా నిర్వహించిన శ్రీరామ నవమి ఉత్సవాలు నేటితో ముగిశాయి. శనివారం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా తరలి వచ్చారు. ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామ ప్రజలకు, భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే శ్రీరామ నవమిని మరింత ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు.



# ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవ ఎన్నిక...

## కామారెడ్డిలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నిర్ణయం



కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభల్లో మోర్తాడ్ మండల ానికి చెందిన జి. కిషన్‌ను రాష్ట్ర కోశాధి కారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఆయన నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర నాయకుడిగా కొనసాగుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జి. కిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ కూలీల పరిస్థితి ఆందోళన కరంగా మారిందన్నారు. కనీస వేతనాలు లేకపోవడం, ఉపాధి అవకాశాల కొరత కారణంగా కూలీలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న వారు కూడా భూములు కోల్పోయి కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి గురించి చెబుతున్నప్పటికీ, పంటలు పండించే వ్యవసాయ కూలీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. కూలీలకు ఆహారం, నివాసం, వైద్య సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కూలీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# సి,ఎం,ఆర్,ఎఫ్ చెక్కుల పంపిణీ...

నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ. 7 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి సి,ఎం,ఆర్,ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ సెక్రటరీ యల్ దత్తాద్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగకరమని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని సీఎం మరియు స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు.



# త్రివేణిలో ఘనంగా 'ఎర్త్ అవర్' అవగాహన కార్యక్రమాలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 28**

శనివారం రాత్రి 8:30 నుండి 9:30 గంటల వరకు, గంట పాటు అవసరం లేని లైట్లు, విద్యుత్ ఉపకరణాలను స్విచ్చాఫ్ చేసి 'ఎర్త్ అవర్' కార్యక్రమంలో పాల్గొనాలని, తద్వారా భూమిని పరిరక్షించాలని త్రివేణి పాఠశాల యాజమాన్యం మరియు ఖమ్మం జిల్లా ఎన్ సీ ఎస్సీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు చిత్రలేఖనం పోటీలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి (పాఠశాల డైరెక్టర్)మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ప్రతి ఏటా 'ఎర్త్ అవర్' పాటిస్తున్నారు. వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు దీనిని నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి 8:30 నుండి 9:30 వరకు అందరూ స్వచ్ఛందంగా విద్యుత్ దీపాలను ఆపివేసి సహకరించాలి"అన్నారు. రాజేంద్ర ప్రసాద్ (ప్రిన్సిపాల్ ) మాట్లాడుతూ "2007లో ఆస్ట్రేలియా లోని సిడ్నీలో వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ ఆధ్వర్యంలో ఈ ఎర్త్ అవర్ ప్రారంభమైంది. అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా దీనిని కొనసాగిస్తున్నారు"అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ

**ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి ఏర్గట్ల మార్చ్ 28 :**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో ఈ నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ ఢ జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఉదయం 11.00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతుంది. జిల్లా కలెక్టర్ గారి లేఖ ప్రకారం ప్రతి నెల 30వ తేదీన మండలంలోని ఒక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో మార్చి నెలకు తాళ్ల రాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అంటరానితనం నిర్మూలనపై ప్రత్యేకంగా అవగాహన కల్పించడంతో పాటు, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించాల్సిన అవసరంపై అధికారులు ప్రజలకు సందేశం ఇస్తారు. మండల అధికారులు, సంఘిక సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, అలాగే ఎస్ సి /ఎస్ టీ సంక్షేమ సంఘాల నాయకులు కలిసి పాల్గొని ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు,ఎస్ సి /ఎస్ టీ సంఘాల నాయకులు, గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# డ్రైవర్ల కంటిచూపే ప్రయాణికుల భద్రత

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

### గంగాధర మండలంలో ఘనంగా Arrive Alive ఉచిత కంటి వైద్య శిబిరం

### హాజరైన వందలాది మంది ఆటో, లారీ మరియు కార్ డ్రైవర్లు

**కరీంనగర్ (గంగాధర), నేషనలిస్ట్ వాయిస్ మార్చి 28:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ దశ "ఆతీతీఅజవ ఆశ్రీఅజవ" రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా, శనివారం గంగాధర మండలం మధురానగర్ గ్రామంలోని ఆరా గార్డెన్స్ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు అత్యంత కీలకమని పేర్కొన్నారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంపై, ముఖ్యంగా కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల భద్రతను కూడా కాపాడవచ్చని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య లక్ష్యమని ఆయన వివరించారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన ఈ శిబిరానికి ప్రాంతీయ వాహన డ్రైవర్ల నుండి విశేష స్పందన లభించింది. ఆటో, లారీ, కార్ తదితర వాహన డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్య బృందం డ్రైవర్లకు సమగ్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు మరియు తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఆజా విజయ్ కుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, మోటార్





వెహికల్ ఇన్స్పెక్టర్స్ (వీఎ×) రవికుమార్, రజిని, మండల ఫీఱూ రాము, మండల తహశీల్దార్ రజిత పాల్గొన్నారు. అలాగే గంగాధర, చొప్పదండి పరిధిలోని ఎస్.ఐ లు వంశీకృష్ణ, రాజు, నరేష్ రెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ లు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలిసిలించి గెట్ వాల్ ను రిపేరు చేయించిన సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 28**

శనివారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎం జె పల్లి హై స్కూల్ నందు మధ్యాహ్న భోజననీ విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డించడం జరిగింది, అన్నము కూరలను పరిశీలించడం జరిగింది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండని మరియు విద్యార్థులకు మంచి ఆహారం ఇవ్వాలని సూచించారు, మరియు బీసీ కాలనీ యందు గేట్ వాల్ రిపేరు చేపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పీ అనురాధ మరియు పదవ వార్డు నెంబర్ ఎమ్ మహేందర్, మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు





## అధ్యక్షుడు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌లో నూతన కమిటీ ఏర్పాటు

### సభ్యుల భాగస్వామ్యంతో అభివృద్ధి దిశగా చర్యలు

### వి ఆర్ కే వెంకట్రాజు కేశిరాజు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 28**



ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌కు ఎన్నికైన సభ్యులకు అధ్యక్షుడు ఐ ప్రభాకర్ అభినందనలు తెలిపారు. సంస్థను మరింత బలోపేతం చేయడానికి సభ్యుల సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, సభ్యత్వం పొందిన వారికి కమిటీలో ప్రాధాన్యత కల్పిస్తూ బాధ్యతలు కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రతి సభ్యుడు తన బాధ్యతను సమర్థంగా నిర్వహించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ప్రెస్ క్లబ్ కార్యకలాపాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం, సభ్యుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఐ ప్రభాకర్ తెలిపారు.

సంకల్ప సిద్ధి మీడియా ఖమ్మం వి ఆర్ కే - వెంకట్రాజు కేశిరాజు

## 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి

### ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.అనురాగ్ జయంతి

**నేషనలిస్ట్ వాయిస్‌రి జిల్లా బ్యూరో మార్చి 28**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం)మండల కేంద్రంలో శనివారం పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల నిర్వహణ సరళిని క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణ జరుగుతున్నాయని అన్నారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో సీసీ టీ.వి నిర్వహణను పరిశీలించారు. తాగునీటి వసతి,ఇతర మౌలిక వసతులు,ఆరోగ్య శిబిరం వంటివి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని,పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్థాయిలో పార్టీ విస్తరణకు శ్రీకారం మూడు మండలాల్లో నియామకాలు మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 28**

ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్వైసీ అధ్యక్షులు ఊకె వెంకన్న మరియు పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి కారం చంద్రయ్య సమక్షంలో చర్ల, దుమ్ముగూడెం మరియు మణుగూరు మండలాలకు సంబంధించిన నాయకులను నియమించడం జరిగింది.నియమితుల వివరాలు:చర్ల మండల అధ్యక్షులు గొంది సుందర్ రావుచర్ల మండల కార్యదర్శి ఇరప బాలకృష్ణదుమ్ముగూడెం మండల అధ్యక్షులు కారం చంటిదుమ్ముగూడెం మండల కార్యదర్శి కురసం చెన్నయ్యమణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు రాధారపు పుష్పఈ నియామక పత్రాలను మద్దిశెట్టి సామేలు చేతుల మీదుగా వారి నివాసంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్ ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్ వై సి



## దేశంలోనే తిరుగులేని శక్తిగా బిజెపి అవతరించింది


### - సిద్ధాంతమే బీజేపీ కి శ్రీరామరక్ష

### - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతకుమార్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని , వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరు శక్తిగా అవతరించిందని , పార్టీ సిద్ధాంతం, జాతీయ వాదమే బిజెపి కి శ్రీరామరక్ష అనిబిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతకుమార్ అన్నారు. శనివారం రాత్రి ర పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ శిక్షణలో భాగంగా కరీంనగర్ మండలం , నార్త్ జోన్, కొత్తపల్లి బిజెపి శ్రేణుల శిక్షణ శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు.నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతం... దేశం కోసం మన పార్టీ ఆలోచించే విధానంతోనే నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీ, .. వరల్డ్ లార్జెస్ట్ పార్టీ ఏ అన్నారు. వరుసగా మూడుసార్లు కేంద్రంలో మన మోడీ ప్రభుత్వం ఉందంటే దానికి ప్రధాన కారణం ప్రజల్లో బిజెపి పట్ల ఉన్న అభిమానం నమ్మకమేనన్నారు. ముఖ్యంగా మన పూర్వీకుల పార్టీ భారతీయ జన సంగ్ 1951లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్థాపించారనీ, ఆయన కూడా హిందూ జాతీయ వాదం, సాంస్కృతిక విలువలు, జాతీయ రక్షణ కోసం ఎంతో కృషి చేశారన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి , మాడ వెంకట్ రెడ్డి తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి ,కరీంనగర్ మండలం అధ్యక్షులు మడిషెట్టిసంతోష్ నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ కార్పొరేటర్ సోమిడి వేణు, బండారి వేణు, మీడియా జిల్లా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా ఈసి డే ఘనంగా నిర్వహించిన నాగేశ్వరావు గోపాలరావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

అంగన్వాడి సెంటర్లో ఘనం ఈ సి సి ఈ డే ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు గ్రామ సర్పంచ్ బి నాగేశ్వరావు పాఠశాల ఉపాధ్యాయ లు ప్రధానోపాధ్యాయులు ఎస్ కే రఫిక్ పాషా ఎల్.గోపాల్ రావు ఎన్ వెంకటేశ్వరావు ఏ విజయలక్ష్మి అంగనవాడి టీచర్లు కౌసల్య రాధా ప్రియాంక సోమ్లీ పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలకి మూడో సంవత్సరం నుండి చదువు చెప్పడం వల్ల వారికి త్వరగా అర్థమైతుంది ఇలాంటి కార్యక్రమాలు చేయటం మంచిదని అన్నారు



## కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 28. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనగానే శ్రీకాంత్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. శనివారం తిరుమల లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనేగౌని నరసింహ గౌడ్, పెద్ద గోల్కొండ మాజీ ఉపసర్పంచ్ స్వరూప గౌడ్. శంకర్ గౌడ్,శ్రీధర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.



# టీ టైం ప్రారంబోత్సవం చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 28**

శనివారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28 వ వార్డు వరంగల్ క్రాస్ రోడ్ లోని మహేష్ టీ టైం షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, భూక్యా సురేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఖమ్మం కార్పొరేటర్ కోప్పేర ఉపేందర్,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గనపారపు వీరయ్య, వెంపటి సురేష్, వెంపటి రవి,తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,కళ్లెం శేషి రెడ్డి, కొట్టం రంజిత్ రెడ్డి, పొన్నేకంటి నరసింహ రావు, సుంకర రమేష్, గణపారపు మధు,శివలింగం, తరుణ్, శేఖర్ రెడ్డి, పోడేటి శ్రీనివాస రావు, జయప్రసాద్ రావు,ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





# మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసిన బర్రె పూజిత జహంగీర్

**నేషనలిస్ట్ వాయిస్రి జిల్లా బ్యూరో మార్చి 28**

యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం మృతురాలి కుటుంబానికి కౌన్సిలర్ బర్రె పూజిత–జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్ కీ చెందిన మాటూరు వెంకటమ్మ, అనారోగ్యంతో మృతి చెందింది. 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత – జహంగీర్ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,వార్డు ప్రజలకు తాము అండగా ఉంటామని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకెళ్లితే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సమస్యలను పరిష్కారిస్తామని,వార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,నాయకులు గోపి బాబు,కరకాల పోచయ్య, భూషపాక యాదగిరి,బర్రె క్రాంతి,బర్రె నరేందర్, భూషపాక బిక్షపతి,బర్రె మోహన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు మండల కేంద్రంలో సంత తైబజార్ వేలం పాట

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 28**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(యం) మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పశువుల సంత మేకల తై బజార్ బహిరంగ వేలంపాట సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ అధ్యక్షతన,మండల అభివృద్ధి అధికారి రాములు నాయక్ మండల పంచాయతి అధికారి శ్యామ్ కుమార్,ఆత్మకూర్ కార్యదర్శి అంబోజు శేఖర్ సమక్షంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ వేలంపాటలో పశువులు, మేకల సంతకు అధికంగా వేలంపాట పాడినందున లోడి ప్రదీప్ నలబై ఐదు వేల రూపాయలకు చేజిక్కించుకున్నారు. అలాగే తై బజార్‌కు అత్యధికంగా వేలంపాట పాడిన మజ్జిగ రాంబాబు,ఇరవై వేల రూపాయలకు చేజిక్కించుకున్నారు. గ్రామ అభివృద్ధి పారదర్శక విధానంలో ఈ వేలంపాట నిర్వహించబడినది అని బీసు స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ తెలిపారు.



# గొప్ప దైవ భక్తుడు ఎమ్మెల్యే జీఎంఆర్


**పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయానికి 75 లక్షల భారీ విరాళం..**

**నేటి వరకు సొంత నిధులతో 210 కు పైగా దేవాలయాల నిర్మాణం..**

**ప్రతి ఒక్కరిలో భక్తి భావం , మతసామరస్యాన్ని పెంపొందించడమే మా లక్ష్యం - ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**

ఒక వైపు అభివృద్ధిలో మరో వైపు ఆధ్యాత్మికలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రతీకగా నిలుపుతూ నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా గుడి, మసీదు, చర్చి నిర్మిస్తే తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. తాజాగా..పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 75 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు 75 లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మతాలు వేరైనా మనుషులందరూ ఒక్కటేనని.. మానవత్వం, ప్రేమ, శాంతి, మరియు సోదరభావం మతాల మూల సూత్రమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూ.. పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 210 కి పైగా దేవాలయాలు, వందకు పైనా మసీదులు, ఆశీర్ఖానాలు, 30 కి పైగా చర్చిలు నిర్మించి పరమత సహనానికి ప్రతీకగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు..దైవం పట్ల అచంచల విశ్వాసం, నిష్కామ కర్మ, మరియు క్రమశిక్షణతో కూడిన జీవనం ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంచుతాయని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలను మర్చిపోయి, మానవుడిగా ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని అనుసరించడమే నిజమైన భక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు





గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న మధు, ప్రభాకర్, సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5న నవీన్ యాదవ్ తో పాటు జిల్లా యాదవ, కురుమ ప్రజాప్రతినిధులకు కు ఘన సన్మానం

**మేకల మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 28**

అఖిల భారత యాదవ మహాసభ – గొర్రెల పెంపకం దారుల సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 5వ తారీఖు ఆదివారం రోజు 10:30 కు ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచిన యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధులు యాదవ కురుమ సర్పంచులు ఉపసర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు బైపాస్ రోడ్డు, రామకృష్ణ ఫంక్షన్ హాల్, ఖమ్మంలో సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించబడుతుందని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, దుబాకుల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నాడు జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని యాదవులను రాజకీయంగా, సామాజికంగా చైతన్య పరచాలనే ఉద్దేశంతో ఇటీవల జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికలో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఖమ్మం జిల్లాలో గెలిచిన యాదవ కురుమ ప్రజాప్రతినిధులను సన్మానించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రంలో జనాభాపరంగా యాదవులు కురుమలు 18 శాతం ఉన్నప్పటికీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు లక్షలు జనాభా ఉన్నప్పటికీ అసెంబ్లీలో గాని, నామినేటెడ్ పోస్టులలో గాని, జిల్లాస్థాయిలో గాని రాజకీయంగా ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, ఇది కేవలం యాదవ జాతిలో ఐక్యత, మరియు సామాజిక చైతన్యం లేకపోవడమేనని, కొన్ని అభివృద్ధి చెందిన కులాలు వివిధ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ వారంతా ఐక్యంగా ఉండి రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, అలాంటి వారిని చూసి బీసీలు ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యాదవ యువకులు యాదవ హక్కుల కొరకు,ఐక్యత పై రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. యాదవులు కురుమలు బీసీలు ఎన్నో సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నా కూడా రాజకీయంగా ఎదగలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కురుమ సంఘాల నాయకులు, మేధావులు పాల్గొంటున్నారని కావున ఈ సన్మాన కార్యక్రమాన్ని యాదవ కురుమలు రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు, గూదే భద్రయ్య, మల్లె బోయిన శ్రీనివాస్, కనక బండి విజయలక్ష్మి చంద్రకాని గట్టయ్య చంద్రకాని రమణ, తెల్లబోయిన రమణ బట్టు కోటేశ్వరరావు, మేకల సైదులు దొంత బోయిన ఉపేందర్, బండారు ప్రభాకర్, దేగల ఉపేందర్ బమ్మిడిశ్రీనివాస్,మొరి మేకల కోటయ్య మొరిమేకల నాగేశ్వరరావు, తోట





అప్పారావు మేడిదల మల్లేష్, రాగం బాబురావు మలాది మల్లయ్య, మంద నాగేశ్వరరావు సత్తి వెంకన్న చింతల నరసింహారావు, ఇమ్మడి రామనాథం కాల్వ నరసింహారావు మేకల అశోక్, శ్రీశైలం యాదవ్, ఎర్రబోయిన నరసయ్య, వరదబోయిన నరసింహారావు, మరియు తదితరులు పాల్గొన్నారు

# పంటలు ఎండిపోకుండా చూడాలి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు: కాసాల

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 28**

నల్గొండ జిల్లా చండూరు మండలంలో విద్యుత్ అంతరాయం మూలంగా ఏ ఒక్క రైతు పంట ఎండిపోకుండా చూడాలని బిజెపి కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి శనివారం చండూరు మండల విద్యుత్ అధికారి పల్లపు సాయి గణేష్ కు చరవాణి ద్వారా కోరారు. అనంతరం చండూరులో రైతులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య ఉందని ఇట్టి లో వోల్టేజ్ సమస్యను అధిగమించాలని,అవసరం ఉన్న చోట వ్యవసాయ కనెక్షన్ల వద్ద లోడ్ బ్యాలెన్సింగ్ పనులు చేపట్టి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా అధికార, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో రైతులు కారింగు వెంకన్న,కన్నెగోని యాదయ్య,సురిగి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల నమోదుకై బడిబాట

**నేషనలిస్ట్ వాయిస్ మోటకొండూరు మండలం మార్చి 28**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మోటకొండూర్ గ్రామంలోని ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపు కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని తల్లిదండ్రులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి కలుసుకుని,ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు,విద్యార్థుల భవిష్యత్తు అవకాశాల గురించి వివరించార. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కలకోట రాజగోపాల్,రమాదేవి,గండ మల్ల విశ్వరూపం,కటుకూరి రమేష్,పాల్గొని, తల్లిదండ్రులకు విలువైన సూచనలు అందించారు. మన పిల్లల భవిష్యత్తు బంగారంగా మారాలంటే నాణ్యమైన విద్యనే బలమైన పునాది. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా మనమందరం కృషి చేద్దాం. అని ఉపాధ్యాయులు అన్నారు.



# విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలి

## - ఉపాధి కార్మికులు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం మార్చి 28**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం చేసిన పనికి కార్మికులకు పే స్లిప్ లు ఇవ్వాలి, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అన్నారు మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల, పేదల పొట్ట గొట్టడానికి తీసుకువచ్చిన విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికులు పనిచేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరినారు. శనివారం అడ్డగుడూర్ మండల పరిధిలోని జనాకిపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం వారి సమస్యలను తెలుసుకొని నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొల్లు యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు రెండు పూటల బువ్వ పెడుతు, ఆర్థికంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. అధికారం చేపట్టిన ఈ పదకొండు సంవత్సరాల నుండి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ కార్మికులను అనేక ఇబ్బందులు పెట్టారని అన్నారు. పని ప్రదేశాల్లో తాగడానికి నీళ్లు ఇవ్వకుండా, నిలువ నీడ లేకుండా, వారం వారం చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా, పనిచేస్తున్నప్పుడు ఫోటోలు దిగి పెట్టాలని వేధించారని వేధిస్తున్నారని అన్నారు. ఇప్పుడేమో అసలు ఉపాధి హామీ చట్టం లేకుండా జి రామ్ జి చట్టం తెచ్చి ఉపాధి హామీ కార్మికుల హక్కులను కూడా కాలరాసారని అన్నారు. 100% నిధులనుండి కేంద్రం తప్పుకొని రాష్ట్రా ప్రభుత్వాలు కూడా 40 శాతం నిధులు ఖర్చు చేయాలని పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా పోరాడాలని అన్నారు. తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నాలుగు నెలలకు పైగా కార్మికులకు చేసిన పనికి డబ్బులు చెల్లించకపోతే కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాబు కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు నూతన జాబు కార్డులు ఇవ్వడం లేదని అన్నారు. అనేకమంది పని లేక జాబు కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, నూతన జాబు కార్డులు ఇవ్వాలని, జి రామ్ జి చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా పాత చట్టాన్ని అమలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని యాదగిరి కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రాచకొండ రాములమ్మ సిపిఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్, రైతు సంఘం నాయకులు బండి లక్ష్మీ నరసింహస్వామి,రామలింగం, పద్మ ,చింత యాదగిరి, అనిత ,యాదమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధవనం సందర్శించిన శ్రీలంక ప్రతినిధులు

21 దేశాల బౌద్ధ బిక్షులు హాజరు

ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచంలో శాంతి స్థాపన అత్యంత కీలకం

శ్రీలంక బుద్ధ సేన రిలీజియస్, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హిణిడుమ సునీల్ సేన్వి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మార్చి 28**

శనివారం ఆయన తెలంగాణ రాష్ట్రంలోని, నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో, ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఎంతో గుర్తింపు పొందిన, ప్రాచుర్యం పొందిన బుద్ధిష్ట మాన్యుమెంట్స్ ఉండడం, ప్రత్యేకించి బుద్ధవనం ప్రాజెక్టు ఎంతో ప్రాముఖ్యత పొందిందని అన్నారు.సమకాలీన ప్రపంచంలో శాంతి అతి ముఖ్యమన్నారు.బుద్ధిజం నుండి అనేక విషయాలను నేర్చు కోవచ్చని, శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ బుద్ధ శాంతి సమావేశం తనకు ఎంతో సంతృప్తిని,విశేష అనుభవాన్ని కలిగించిందని తెలిపారు. బుద్ధవనం లాంటి ఆధునిక బుద్ధ ప్రాజెక్టులు మరియు నమూనాలను శ్రీలంకలో కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మంత్రి పర్యటనలో 21 దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులు, బిక్షుణీలు,విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధవనం చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, బుద్ధవనం ఫౌండర్ మాజీ డీజీపీ ఆంజనేయ రెడ్డి, నటుడు గగన్ మాలిక్, వియత్నాం ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ తిక్నాథ్ టు,నవ నలంద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్,శాసన సభ్యుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.








# వెలుగుమట్లలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యం

విద్యుత్, త్రాగునీటి సదుపాయాల పనులు పూర్తి

లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి - 28:**

వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలతో కూడిన మోడల్ కాలనీగా అభివృద్ధి చేసి పేదలకు గౌరవప్రదమైన జీవన వాతావరణం కల్పిస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ మ్యాప్ ద్వారా వివరిస్తూ కాలనీలో ఇప్పటికే విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వీధి దీపాల పనులు పూర్తి అయ్యాయని, వాటర్ ట్యాంక్ నుండి ఇంటింటికీ త్రాగునీటి పైప్‌లైన్ అనుసంధానం జరుగిందని తెలిపారు. అలాగే అంతర్గత రోడ్ల నిర్మాణం, రవాణా సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల మౌళిక అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి కుటుంబానికి త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాలు సమగ్రంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత పది సంవత్సరాల కాలంలో పేదలు మౌళిక సదుపాయాల కొరతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన గృహ నిర్మాణం పూర్తి చేయించడమే లక్ష్యమని అన్నారు.వెలుగుమట్ల కాలనీలో విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థ వంటి అన్ని సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేసి ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. కాలనీలో స్కూల్, కమ్యూనిటీ హాల్, పార్క్ వంటి సామాజిక వసతులను కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. నెలలోపు డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేయాలని, వర్షాకాలం కాలనీలో నీటి నిలువ సమస్యలు ఉండకూడదని మంత్రి ఆదేశించారు.హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకోవాలని మంత్రి సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్దేశిత గడువులోనే అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఆర్&బీ ఎస్ఈ యాకుబ్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు డి. జయచందర్, సైదులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# లోక్ అదాలత్ ద్వారా 546 కేసులు పరిష్కారం

కక్షిదారులకి కుదిరిన ఒప్పందం

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం మార్చి 28**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 546 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సత్తయ్య లు కలిసి కోర్టు హల్ లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో సివిల్, క్రిమినల్, బ్యాంకు, ప్రీ లిటిగేషన్, ఇతర ప్రీ లిటిగేషన్, పిట్టి కేసులు పరిష్కరించుకున్నారు. బ్యాంక్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసుల ద్వారా 5,18,350/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజీ మార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా సీతారామ కళ్యాణం అన్నదానంతో భక్తి వాతావరణం... పగడాల

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 28**

ఖమ్మం కార్పొరేషన్ 42వ డివిజన్ వాస్తవ్యులు తోడేటి లింగరాజు యాదవ్ స్థానికంగా నిర్మించిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ ప్రతిష్ట తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిన్న శ్రీ పంచముఖ ఆంజనేయ దేవస్థానం నందు అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహించగా, దానికిగాను శనివారం అన్నదాన కార్యక్రమాన్ని వారి సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణ, ఖమ్మం నగర టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తోడేటి లింగరాజు తండ్రి తోడేటి వెంకటేశ్వర్లు ఎస్ఐగా పదవి విరమణ చేసి ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, భౌతికంగా వారు మన మధ్యలో లేకపోయినా గుడికి చేసిన సేవలను వారి కుమారుడు లింగరాజు కొనసాగించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఆలయ కార్యక్రమాలలో పాల్గొని ధార్మిక సేవలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి రెడ్డి మాజీ సుడా డైరెక్టర్ దొంగల తిరుపతిరావు ,స్థానిక డివిజన్ పార్టీ అధ్యక్షుడు షబ్బీర్, ముజాహిద్, షకీనా, ఉస్మాన్ ,53వ డివిజన్ ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ శ్రీనివాస్, 56వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు చెన్నబోయిన ఉదయ్ కుమార్, ఇతర పార్టీ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం మార్చి 28**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన బైకాని నరసింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సహకారంతో వారి కుటుంబానికి 37 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాంపల్లి లింగయ్య, దండిగ నాగరాజు, కంకణాల శేఖర్ రెడ్డి, యాదగిరి,నరసింహ, శంకరాచారి, లింగయ్య, శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 28**

తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు: మార్చి 29 వ తారీఖున తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరపాలని తెలుగు దేశం పార్టీ శ్రేణులను కోరుతున్నాం. తెలుగు నేలకు వెలుగులు తెచ్చిన తెలుగు దేశం పార్టీ ఆవిర్భావంతో వచ్చిన రాజకీయ చైతన్యం దేశంలో ఎక్కడా లేదు. మండల వ్యవస్త ఏర్పాటుతో ప్రజల ముంగిటకు పాలన తీసుకు వచ్చిన ఘనత, జనతా వస్త్రాల పంపిణీ, 2 రూపాయలకే కిలో బియ్యం, పక్క గృహాల నిర్మాణం తదితర పథకాలన్నీ తెలుగు దేశం పార్టీ మానస పుత్రికలు. సైబరాబాద్ సృష్టితో ప్రతి పల్లె నుండి ఒక్కరో ఇద్దరో సాఫ్ట వేర్ ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆ ఘనత తెలుగు దేశానిదే. దేశంలో ఏ రాష్ట్రం లో లేని తలసరి ఆదాయం కూడా తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉంది. మన ఆడపడుచుల నుదుటి సిందూరాన్ని తుడిచి వేసిన ముష్కరులను ఏరివేసే కీలక ఆపరేషన్ సిందూర్ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉన్న తెలుగు దేశం పార్టీ పుట్టుక అంటే తెలుగు ప్రజలకు పండగ లాంటిది. ఆ పండగను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాం.



# తెలంగాణ లెజిస్లేటర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 28**

తెలంగాణ లెజిస్లేటర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ 2026ఫీట్ స్టేట్ 28 వ మార్చి 2026 స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ డిపార్ట్మెంట్ ఆఫ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వైరా నియోజవర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు.



# చిన్నంబావి నూతన ఎస్సై రామన్ గౌడ్ ను సన్మానించిన

## కొప్పునూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్నేషనలిస్ట్ వాయిఐ**

చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై రామన్ గౌడ్ ను పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి స్వాగతం చెబుతూ మంచి సర్వీసును చిన్నంబావి మండల ప్రజలందరికీ అందించాలని ఎలాంటి పక్షపాత ధోరణి చూపించకుండా అందరికీ సమాన న్యాయం చేయాలని కోరుతూ చిన్నంబావి మండలంలోని అన్ని గ్రామాలలో లా అండ్ ఆర్డర్ రాజ్యాంగబద్ధంగా ఉపయోగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి పైన చట్టపరంగా తగు చర్యలు తీసుకొని సమసమాజ స్థాపనలో మీరు భాగస్వాములు కావాలని కోరుకుంటూ ఎస్సై రామన్ గౌడ్ కు స్వాగతం పలికిన చిన్నంబావి మండల కొప్పునూరు గ్రామ భారత రాష్ట్ర సమితి నాయకులు. చిన్నంబావి మండల ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ మండలానీ నేర రహిత మండలం గా తీర్చిదిద్దడమే డిపార్ట్మెంట్ గా మా బాధ్యత అని, నేర రహిత మండలంగా ఉండాలంటే మాకు ప్రజల సహకారం అవసరమని, మీ మీ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గాని మతవిద్వేషాలు గాని లేకుండా గ్రామ ప్రజలు సమిష్టిగా ఉంటూ మీ మీ గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎవరైనా ప్రభుత్వ భవనాల దగ్గర, పాఠశాలల దగ్గర, దేవాలయాల దగ్గర, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారి సమాచారం ఒక బాధ్యతగల పౌరులుగా మాకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయవద్దని చిన్నంబావి మండల అన్ని గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కొప్పునూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నంది రాజేశ్వర్ రెడ్డి, ఆనంద్ యాదవ్, వడ్డెమాన్ రామకృష్ణుడు, అగ్గనగారి వెంకట్రామారెడ్డి, తగరం ఆటో కురుమయ్య, కత్తి నారాయణ, తగరం వకీల్ బాలకిష్టయ్య, తగరం నాగరాజు, తగరం ఉగ్ర నరసింహ, పోలమోని కురుమూర్తి, బడికల బాబు యాదవ్, మరియు వెల్టూరు గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పూసలపాటి నాగమద్దిలేటి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ప్రశ్నించే నాయకత్వం లేక మండలంలో అభివృద్ధి పనుల నిర్లక్ష్యం

- ఎక్కడ వేసిన గొంగడి అక్కడే గా మారిన గ్రామాల పరిస్థితి...
- ప్రతిపక్షం ఉందా లేదా అన్న సందేహంలో ప్రజలు...

**(నేషనలిస్ట్ వాయిస్నేషనలిస్ట్ వాయిఐ) మార్చి 28, పినపాక ప్రతినిధి.**

కరకగూడెం పర్యవేక్షణ లేక నాసిరకం పనులు పెరుగుతున్నాయనే ఆరోపణలు. గ్రామస్థాయి కార్యకర్తల్లో నిరుత్సాహం, ఆవేదనప్రజా సమస్యలకు స్పందించే వేదిక లేక ఇబ్బందులు.బాధ్యతాయుత ప్రతిపక్షం అవసరమని ప్రజల డిమాండ్.పారదర్శక పాలనకు గట్టిగా ప్రశ్నించే నాయకత్వం కావాలి మండలంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రశ్నించే నాయకత్వం లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు సక్రమంగా జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ పనులు ప్రారంభించినా అవి పూర్తికాకుండా మధ్యలోనే నిలిచిపోతున్నాయని, కొన్ని పనులు నాశరకంగా ఉంటున్నాయని ప్రజలు పలుమార్లు మందలించిన పట్టించుకున్న దాఖలు లేవని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా పరిస్థితి మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సరైన సమాధానాలు లేకపోవడం నాయకత్వ లోపాన్ని స్పష్టంగా చూపిస్తున్నదని అభిప్రాయపడుతున్నారు.అనంతరం మండలంలో సిపిఐ, సిపిఎం, బి ఆర్ఎస్, టిడిపి, బీజేపీ వంటి ప్రధాన రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ, ప్రతిపక్షం ఉందా లేదా అన్న సందేహాలు ప్రజల్లో బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి. అధికార పక్షం చేపడుతున్న పనులపై గట్టి పర్యవేక్షణ లేకపోవడంతో అనేక లోపాలు వెలుగుచూస్తున్నాయని వారు అంటున్నారు. ప్రతిపక్షం బలంగా లేకపోవడం వల్ల అభివృద్ధి పనుల్లో నాణ్యత తగ్గిపోతుందని, కొంతమంది కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక గ్రామస్థాయి కార్యకర్తలు కూడా నిరుత్సాహానికి గురవుతున్నారని సమాచారం. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లే వేదిక లేకపోవడంతో వారు దీనస్థితిలో ఉన్నారని, తమ సమస్యలను వినిపించుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. ప్రతిపక్షం బలంగా ఉంటేనే అధికార యంత్రాంగంపై నియంత్రణ ఉండి, పనులు పారదర్శకంగా జరుగుతాయని ప్రజలు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో మండలంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరం అత్యవసరంగా మారిందని, ప్రజల తరఫున గట్టిగా నిలబడి ప్రశ్నించే నాయకులు ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. అప్పుడే గ్రామాల అభివృద్ధి సరైన దిశలో సాగి, ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష బలహీనతతో ప్రజల్లో తగ్గుతున్న నమ్మకం,సిపిఐ, సిపిఎం కాలం గుర్తుచేసుకుంటున్న గ్రామస్థులు ప్రశ్నించే నాయకత్వం లేక ప్రజల్లో పెరుగుతున్న నిరాశ ప్రతిపక్షం చురుకుగా మారాలని ప్రజల యొక్క కోరిక. ఇంతకుముందు గ్రామాల్లో సిపిఐ, సిపిఎం వంటి ప్రతిపక్ష పార్టీలు బలంగా ఉండటంతో ప్రజలు కొంతమేరకు ధైర్యంగా ఉండేవారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అధికారులను ప్రశ్నించే నాయకత్వం ఉండేది. కానీ ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న ఆ నమ్మకం రోజురోజుకూ తగ్గిపోతూ, ప్రజల్లో నిరాశ పెరుగుతోందని వారు చెబుతున్నారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లే ప్రతిపక్షం బలహీనపడడంతో, అధికార పక్షంపై పర్యవేక్షణ తగ్గిపోయిందని అభిప్రాయపడుతున్నారు. దాంతో అభివృద్ధి పనుల్లో పారదర్శకత లోపించడంతో పాటు నాణ్యత కూడా తగ్గుతోందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు చురుకుగా వ్యవహరించి, ప్రజల సమస్యలపై గట్టిగా స్పందించాలని, ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ముందుకు రావాలని










గ్రామస్థులు కోరుతున్నారు. పైస్థాయి నాయకత్వానికి చేరని గ్రామ సమస్యలు,మండల స్థితిగతులపై ఉన్నత నాయకత్వం మౌనం పై ఆరోపణలు. కార్యకర్తల సమస్యలు పట్టించుకోని పార్టీ వ్యవస్థపై విమర్శలు

**గ్రామాల వాస్తవ పరిస్థితులపై దృష్టి పెట్టాలని ప్రజల డిమాండ్.**

మండలంలో జరుగుతున్న పరిణామాల మధ్య బలహీనంగా మారిన ప్రతిపక్ష పార్టీల పరిస్థితిపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధి పనుల్లో ఉన్న లోపాలు పైస్థాయి నాయకత్వానికి తెలుస్తున్నాయా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సరైన స్థాయికి చేరడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను సమర్థంగా ప్రతిబింబించే విధంగా పార్టీలు వ్యవహరించడం లేదని, పైస్థాయి నాయకత్వం గ్రామాల్లో జరుగుతున్న వాస్తవ పరిస్థితులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పార్టీలు తమ అంతర్గత వ్యవస్థను బలోపేతం చేసుకుని, కిందిస్థాయి కార్యకర్తలకు ప్రోత్సాహం అందించి, ప్రజా సమస్యలపై గట్టిగా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# పోలీస్ సిబ్బంది బకాయిలను వెంటనే చెల్లించాలి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్

## సరెండర్ టీఏలు, డీఏలు రాక కానిస్టేబుళ్లు, ఎస్ఐల ఆర్థిక ఇబ్బందులు

## కరీంనగర్ జిల్లా పోలీస్ సిబ్బంది పక్షాన నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే

**హుజురాబాద్ మార్చి 28 నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజల రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, ఎస్ఐలకు రావాల్సిన వివిధ రకాల ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈ క్రింది కీలక అంశాలను ప్రస్తావించారు:ఆర్థిక ఇబ్బందుల్లో రక్షక భటులు ప్రజల కోసం రాత్రింబవళ్లు విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందికి రావాల్సిన సరెండర్ టీఏలు డీఏలు మరియు ఇతర ఎరియర్స్ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉండటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్ల నుండి ఎస్ఐల వరకు అందరూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ కుటుంబ అవసరాలను తీర్చుకోలేక సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి విజ్ఞప్తి: కరీంనగర్ జిల్లాలోని ప్రతి పోలీస్ సిబ్బంది తరఫున ఈ సమస్యను తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొనే పోలీసులకు, వారి కష్టార్జితమైన జీతభత్యాలు మరియు బకాయిలను సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.వెంటనే పరిష్కరించాలి: పోలీస్ సిబ్బంది నైతిక ధైర్యాన్ని దెబ్బతీయకుండా, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న అన్ని బకాయిలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బకాయిల చెల్లింపులో జాప్యం చేయడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి రాకూడదని హెచ్చరించారు.

# పాలకుర్తి మండలంలో డబల్ బెడ్ ట్రబుల్స్ షురూ


## పంపిణీకి ముందే ఇళ్లలోకి సిరిసన్నగూడెం వాసులు

## న్యాయం చేయాలంటూ నిరుపేదల ఆందోళన

## అదుపు చేయడంలో అధికారులు వైఫల్యం

**జనగామ జిల్లా, మార్చి28( నేషనలిస్ట్ వాయిస్)**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం పరిధిలో డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో ప్రభుత్వం యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందని నిర్మాణం పూర్తి చేసి రెండెళ్లు గడిచినా పంపిణీ చేయడం లేదని ఆగ్రహంతో గ్రామాలలో ప్రజలు ఇళ్లలోకి ప్రవేశం చేయడం చర్చనీయాంశంగా మారింది. మండల పరిధిలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అధికారికంగా కేటాయింపులు చేయకపోవడంతో నిర్మాణం పూర్తి అయి పంపిణీ చేయని ఇళ్లలోకి ఆయా గ్రామాలలోని వారు అందులో ప్రవేశించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే శనివారం పాలకుర్తి మండలం సిరిసన్నగూడెంలో నిర్మాణం పూర్తి చేయబడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి గూడెం వాసులు ప్రవేశించారు. అధికారులు సర్ది చెప్పడానికి ప్రయత్నించి విఫలమయ్యారని, నిరుపేదలైన నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతుందని తమకు న్యాయం చేయాలని గూడెంలోని ఆశావాహులు ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులను గుర్తించి కేటాయించడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహించడంతోనే ఇళ్లలోకి ప్రవేశించినట్లు సిరిసన్నగూడెం వాసులు పేర్కొన్నారు. దీంతో పాలకుర్తి మండల పరిధిలో మళ్లీ డబుల్ బెడ్ రూమ్ ట్రబుల్స్ చర్చ తెరమీదకు వచ్చింది. అనధికారికంగా డబుల్ ఇళ్లలోకి ప్రవేశించిన వారిపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొని నిరుపేదలకు న్యాయం చేస్తారా..? లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



# కోనేరు రంగారావు సిపార్సులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాల్సిందే రాష్ట్ర అధ్యక్షులు పాయం డిమాండ్...?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లానేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 28.**




షెడ్యూల్ ఏరియా మరియు గోదావరి పరివాహక ప్రాంతాలైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు పేరూరు నుండి విఆర్ పురం అలాగే వేలేరుపాడు నుండి ఏటూరునాగారం వరకు గోదావరి పరివాహ ప్రాంతాలలో గోదావరి అటు వైపు ఇటు వైపు ఉన్న సారవంతమైన ఆదివాసీల భూములు ఉండేవని ఆ భూములు ఇప్పుడు పరాయికరణ వలసవాదుల చేతుల్లోకి వెళ్లిపోయాయని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ శనివారం నాడు ఒక ప్రకటనలో ఆరోపించారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో షెడ్యూల్ ఏరియాలలో ఆదివాసీల భూముల అన్యాక్రాంతం పై. కోనేరు రంగారావు నేతృత్వంలోని ఒక కమిటీని ఏర్పాటు చేసి షెడ్యూల్ ఏరియాలో ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించి ఆదివాసీల అన్యాక్రాంత భూములపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసిందని గుర్తు చేశారు.కొమరం భీమ్ ఆదివాసీల పోరాట ఫలితమే నిజాం ప్రభుత్వం 13 47. పాసలి ( క్రీ.శ. 1937 ). 1359. పాసలి ( క్రీ. శ. 1947). చట్టాల ద్వారా గిరిజన భూబదలాయింపు నిషేధ చట్టానికి పునాదులు వేశారని గిరిజనుల హక్కుల రక్షణ కోసం 1949 అక్టోబర్ 1న చట్టం తయారు చేయబడిందని 1946లో నిజాం ప్రభుత్వం తెలంగాణలో గిరిజనుల ప్రయోజనాలను కాపాడుటకై సాంఘిక సంక్షేమ శాఖ సంస్థ ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతాలలో చట్టం చేశారని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతాలలో తేదీ 2 /6 /2014 సాదా బైనామా పామ్ అర్జీల ప్రాథమిక పరిశీల నివేదికలో ఎనిమిదవ కాలంలో దరఖాస్తులో కోరిన భూమి ఏజెన్సీ ఏరియా లో ఉండి ఏజెన్సీ చట్టం ఉల్లంఘన కిందకి వచ్చును అని స్పష్టంగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో రెవెన్యూ అధికారులుగా పనిచేసిన ఏజెన్సీ చట్టం ఉన్నదని చూడకుండా ఏమాత్రం పరిగణ లోకి తీసుకోకుండా ఉబ్బడి ముబ్బడిగా పైసలకు కక్కుర్తి పడి గిరిజనేతరులకు మరియు ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేశారని ఆరోపించారు. కావున కోనేరు రంగారావు సిఫార్సులు ఏజెన్సీలో షెడ్యూల్ ఏరియాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# కులం మతం మనిషికి అవసరమా

**నేషనలిస్ట్ వాయిస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో ఎం రమేష్ సీనియర్ జర్నలిస్టు మార్చి 28**

ఉమ్మడి నల్లగొండ జిల్లా కుళ్ళి కంపు కొడుతున్న కులం, మానవత్వానికి మంట పెడుతున్న మతం మనిషికి అవసరమా? ఇది ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన సమయం వచ్చింది. ఇటీవల జరుగుతున్న కుల,మత వరమైన పరిణామాలపై దేశపౌరుల మనసులు తీవ్రమైన కలత చెందుతూ ఉంటాయి. ఎక్కడ చుసినా కుల గొడవలు,మత ఘర్షణలతో దేశం మొత్తం వీటి చుట్టే పరిభ్రమిస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం అంతా శాస్త్ర, సాంకేతిక రంగాలను అందిపుచ్చుకొని విశ్వ రహస్యాలను విప్పే పనిలో వేగంగా దూసుకుపోతుంటే, మరోవైపు మన భారతదేశం మాత్రం ఇంకా కులం, మతం పేరుతో అనాగరికతను ఆలింగనం చేసుకుని, మనుషుల మధ్య పూడ్చలేని అగాధాలు పెంచుకుంటూ కొట్టుకు చస్తుంది. మన కంటే వెనుక స్వాతంత్ర్యం పొందిన దేశాలు అభివృద్ధిలో, శాస్త్ర, సాంకేతికత రంగాలలో వాయువేగంతో ముందుకు పయనిస్తుంటే. మన భారతదేశం మాత్రం 78 ఏళ్లుగా ఇంకా "కులం కుంపట్లు రాజేసుకుని మతం మంటలు వేసుకుని "మనుషులం అనే స్పృహ కోల్పోయి,మెదడు లేని రెండు కాళ్ళ జీవుల్లా జీవిస్తూ, అందమైన మానవ జిందగీని కాల్చి బూడిద చేసుకొని, ఆ బూడిదను విభూతిగా పెట్టుకొని విచిత్రమైన జంతువుల్లా ప్రవర్తిస్తున్నాం. పైగా దీనికి విజ్ఞానం,వివేకం, శాస్త్రం అంటూ పెద్ద పెద్ద పేర్లు పెట్టుకుని, మురికిలో కూర్చొని మురిసి,మైమరచి పోతున్నాం. ఇదంతా చూస్తుంటే,మనంమంతా ప్రపంచంలోనే అతి పెద్ద పిచ్చి ఆసుపత్రిలో రోగులుగా,జీవం ఉన్నా జీవితం లేని మూగజీవుల కంటే హీనంగా జీవిస్తున్నామా అనిపిస్తుంది. అయినా మూడు పూటలా కూడు పెట్టని కులం, మానవత్వాన్ని మంట కలిపే మతం,బలిసినోడికే బాగా ఉపయోగపడే రిజర్వేషన్ లేకుండా మనిషి జీవించలేడా? ఇలా కులంతో మతంతో నిత్యం ఘర్షణ పడుతూ, భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టుకుంటూ సమాజానికి ఏ సందేశం ఇస్తున్నామో మనం ఒక్కసారి ఆలోచన చేయకుంటే,ఇంకా వెయ్యేళ్ళు అయినా భారతదేశం కులమత మంటల్లో కాలుతూనే ఉంటుంది. ఇవి నిజంగా మనిషికి అవసరమా? బాబా సాహెబ్ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 1936 లోనే "అన్నిహిలేషన్ అఫ్ క్యాస్ట్" అనే స్పీచ్ (తర్వాత పుస్తకంలా ముద్రించబడింది) లో చాలా స్పష్టంగా చెప్పారు. "కులం ఒక వ్యవస్థ, ఆ వ్యవస్థ మనుషులను మనుషులుగా చూడదు,కేవలం జాతులుగా చూస్తుంది" అన్నారు. ఆయన కులాన్ని"కుళ్ళిన గుడ్డు"తో పోల్చారు. ఇప్పటికీ ఆ కుళ్ళు వాసన దేశాన్ని వదలడం లేదు. ఎన్ని రిజర్వేషన్లు,ఎన్ని చట్టాలు వచ్చినా,ఒక దళితుడు ఆలయంలోకి వెళ్తే, ఒక ముస్లిం పొరుగూరిలో నివసిస్తే, ఒక క్రైస్తవుడు గ్రామంలో పెళ్లి చేసుకుంటే కులం పేరు మీద,మతం పేరు మీద వివక్ష కొనసాగుతూనే ఉంది. ఇందులో మతం మరింత ప్రమాదకరం "అందరూ దేవుని ముందు సమానం"అని చెప్పి, లోపల కులాలు, వర్గాలు, లింగ వివక్షలు కొనసాగించడం అలవాటుగా చేసుకున్నారు. అందుకే పెరియార్ "మతం మానవత్వపు శత్రువు" అని అన్నారు. మతం పేరు మీద జరిగిన హత్యలు,ద్వేషాలు, యుద్ధాలు చరిత్రంతా నిండి ఉన్నాయి. ఇస్లాం, క్రైస్తవం, హిందూ ఏ, మతమైనా,ఒక్కసారి అధికారం లేదా రాజకీయం చేతుల్లో పడితే మానవత్వానికి మంటలు పెడుతుంది. సుప్రీం కోర్టు గత వారం (24 మార్చి 2026) ఇచ్చిన తీర్పు ఇందుకు తాజా ఉదాహరణగా చూడాలి. క్రైస్తవం లేదా ఇస్లాంలోకి మారిన ఎస్సీలకు ఎస్సీ హోదా ఉండదు. అంటే, మతం మారినా కులం వాసన మాత్రం వదలడం లేదు. ఇక్కడ విషయమేమిటంటే మనిషికి కులం మతం అనేది అవసరం లేదు. ఒక మనిషి జన్మించినప్పుడు కులం లేదు, మతం లేదు. అవి సమాజం వేసిన ముద్రలు (లేబుల్స్) మాత్రమే. ఆ ముద్రలు మనుషులను విభజిస్తాయి, భయపెడతాయి,రక్షణ కోసం బానిసలుగా చేస్తాయి. అందుకే దేశంలో రిజర్వేషన్ లేకుండా, కుల సర్టిఫికెట్ లేకుండా "నో రిలీజియన్"అని అఫిడవిట్ ఇచ్చి జీవించాలనుకునే యువత ఇప్పుడు క్రమంగా పెరుగుతోంది. తమిళనాడులో స్నేహా పార్టీబరాజా 2019లో "నో కాస్ట్, నో రిలీజియన్" సర్టిఫికెట్ పొందినప్పటి నుంచి ఈ ఉద్యమం మొదలైంది. తెలుగు రాష్ట్రాల్లో కూడా తహసీల్దార్ ఆఫీసుల్లో అలాంటి అప్లికేషన్లు మెల్లగా పెరుగుతున్నాయి. అసలు మనిషికి అవసరం ఏమిటి ?మనిషి ఒక జీవిత కాలంలో బతకడానికి నైపుణ్యం,విద్య,మానవత్వం, పని చేసే ధైర్యం కావాలి. కులం లేకుండా, మతం లేకుండా జీవించే వారు ఎవరూ పాపం చేయరు. వారు తమ పిల్లలకు కులం సర్టిఫికెట్ కావాలని అడగరు,మతం పేరు మీద ద్వేషం నేర్పరు. అందరినీ సమానంగా,ప్రేమగా చూస్తారు. సామజిక బాధ్యతతో సమాజ వికాసానికి దోహదపడతారు. మానవ అభివృద్ధికి మార్గం వేస్తారు. మరి ఇలాంటి సమాజం కోసం పాలకులు ఎందుకు ఆలోచించడం లేదు? ఎందుకంటే కులం-మతం రాజకీయాలకు ఓటు బ్యాంకులు. వాటిని కొనసాగించాలంటే మనుషులను మనుషులుగా చూడకూడదు. కానీ, చరిత్ర వాస్తవాలు చెప్పినట్లు ఏ వ్యవస్థైనా మనుషులే మార్చగలరు. ఎలా మార్చాలి అనేది ఏ ఒక్కరి ప్రశ్న కాదు,ఇది దేశం యొక్క ప్రశ్నగా మారాలి. కుళ్ళి కంపు కొట్టే కులం,మనిషిని మత్తులో ఉంచి, మానవత్వానికి మంట పెట్టే మతం మనిషికే కాదు మొత్తం సమాజానికే అవసరం లేదు. మనిషికి కావాల్సిన ఏకైక అవసరం మనిషి మనిషిగా బతకడం మాత్రమే. జీవితం



# చిన్నంబావి నూతన ఎస్సై రామన్ గౌడ్ ను సన్మానించిన

## రాష్ట్ర దళితరత్న అవార్డు గ్రహీత బచ్చలకూర స్వామి

## అమ్మాయి పల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై రామన్ గౌడ్ ను పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి స్వాగతం చెబుతూ మంచి సర్వీసును చిన్నంబావి మండల ప్రజలందరికీ అందించాలని ఎలాంటి పక్షపాత ధోరణి చూపించకుండా అందరికీ సమాన న్యాయం చేయాలని కోరుతూ చిన్నంబావి మండలంలోని అన్ని గ్రామాలలో లా అండ్ ఆర్డర్ రాజ్యాంగబద్ధంగా ఉపయోగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి పైన చట్టపరంగా తగు చర్యలు తీసుకొని సమసమాజ స్థాపనలో మీరు భాగస్వాములు కావాలని కోరుకుంటూ ఎస్సై రామన్ గౌడ్ కు స్వాగతం పలికిన చిన్నంబావి మండల అమ్మాయి పల్లి గ్రామ రాష్ట్ర దళితరత్న అవార్డు గ్రహీత బచ్చలకూర స్వామి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. చిన్నంబావి మండల ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ మండలానీ నేర రహిత మండలం గా తీర్చిదిద్దడమే డిపార్ట్మెంట్ గా మా బాధ్యత అని, నేర రహిత మండలంగా ఉండాలంటే మాకు ప్రజల సహకారం అవసరమని, మీ మీ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గాని మతవిద్వేషాలు గాని లేకుండా గ్రామ ప్రజలు సమిష్టిగా ఉంటూ మీ మీ గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎవరైనా ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, దేవాలయాల దగ్గర, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారి సమాచారం ఒక బాధ్యతగల పౌరులుగా మాకు సమాచారం అందించాలని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో బండారు స్వామి, బండారు నారాయణ, బండారు కవీందర్, బండారు దర్గయ్య, పాల్గొన్నారు.



# ఆర్టీసీ సేవలు మెరుగుపరచాలి

## రవాణా శాఖ మంత్రికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి

### కొత్త బస్సులు, అదనపు రూట్లు మరియు బస్ స్టేషన్ల ఆధునీకరణపై ముఖాముఖి చర్చలు

### ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం

**హుజురాబాద్ మార్చి 28 నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సేవల మెరుగుదలకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహిస్తున్న ముఖాముఖి సమావేశాలు శనివారం మూడో రోజుకు చేరుకున్నాయి. హైదరాబాద్ లోని కాకతీయ కరీంనగర్ భవనంలో జరిగిన ఈ సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని, తన నియోజకవర్గంలోని ఆర్టీసీ సమస్యలపై మంత్రికి సుదీర్ఘమైన వినతిపత్రాన్ని సమర్పించారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ మరియు ఖమ్మం జిల్లాల ఎమ్మెల్యేలు కూడా ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రధానాంశాలు ఇవే:

**మహాలక్ష్మీ పథకం - అదనపు బస్సుల అవశ్యకత:**


రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం వల్ల మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని, దీనివల్ల ప్రస్తుతం ఉన్న బస్సులు ఏమాత్రం సరిపోవడం లేదని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో విద్యార్థులు, ఉద్యోగులు బస్సుల్లో ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గానికి తక్షణమే కొత్త బస్సులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

**కొత్త రూట్లు మరియు గ్రామీణ సర్వీసులు:**

నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు ఆర్టీసీ సేవలను విస్తరించాలని, గ్యాప్ ఉన్న రూట్లలో అదనపు సర్వీసులను నడపాలని కోరారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న రూట్లలో బస్సుల ఫ్రీక్వెన్సీని పెంచడం ద్వారా ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రిని కోరారు.

**మౌలిక సదుపాయాల కల్పన:**

బస్ స్టేషన్లలో ప్రయాణికులకు కనీస వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు మరియు వెయిటింగ్ హాళ్ల సౌకర్యం మెరుగుపరచాలని విన్నవించారు. శిథిలావస్థలో ఉన్న బస్ స్టాండ్లకు మరమ్మతులు చేపట్టి, ఆధునిక వసతులతో ప్రయాణికులకు సౌకర్యవంతంగా





మార్చాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో కొత్త డిపోల ఏర్పాటు మరియు ఉన్న డిపోల సామర్థ్యం పెంచడంపై చర్చించారు.

**మంత్రి స్పందన:**

ఎమ్మెల్యేలు ప్రస్తావించిన సమస్యలను సావధానంగా విన్న మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. దశలవారీగా కొత్త బస్సుల కొనుగోలు మరియు మౌలిక సదుపాయాల కల్పన చేపడతామని హామీ ఇచ్చారు.

**ముగింపు**

ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, రవాణా శాఖ ఉన్నతాధికారులు మరియు ఆర్టీసీ ఉన్నత స్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజారవాణా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఎమ్మెల్యేలు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# తెలంగాణ కార్మిక సమాఖ్య జిల్లా అధికార ప్రతినిధిగా నాయిని శ్రీనివాస్ రెడ్డి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్నేషనలిస్ట్ వాయిఽ,మార్చి 28.**



తెలంగాణ కార్మిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధిగా బయ్యారం మండల కేంద్రానికి చెందిన నాయిని శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ లో తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రాములు ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ కార్మిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. తెలంగాణ కార్మిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధిగా మండలానికి చెందిన నాయిని శ్రీనివాస్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు.

# మెడికల్ బోర్డు నిర్వహించాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో

## కాపుకృష్ణ ముఖ్య ప్రధాన కార్యదర్శి అన్ని మైన్స్ డిపార్ట్మెంట్స్ మీద నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన తెలియజేసి మెమొరండం ఇవ్వడం జరిగింది

## జూలై , నవంబర్ నెలలో అర్హత కలిగి అన్ఫిట్ చేయని కార్మికులకు

## తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించాలి

## విజిలెన్స్ లో ఉన్న మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 28.**

కొత్తగూడెం ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘాలు, కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి. గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున రెండు వేలకు పైగా కార్మికులన్యాయం చేయాలి. సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి వీకే కోల్ మైన్ ను సింగరేణి యంత్రాలతో సింగరేణి ఉద్యోగులతో బొగ్గు వెలికి తీయాలి కొత్తగూడెం ఏరియా లో సర్పస్ లో ఉన్న కాళిలను పీవీకే అండర్ గ్రౌండ్ కార్మికుల తో పరదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా నింపాలి. కొత్తగూడెం ఏరియా వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో (టి బి జి కే ఎస్) వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ పాల్గొని గనిలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి గని మేనేజర్లకు మరియు డిపార్ట్మెంట్ హెడ్ లకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బోరింగ్ శంకర్, గిన్నారపు మహేందర్, నేమిళ్ల వెంకటేశ్వర్లు, రాజకుమార్, కృష్ణయ్య, వెంకట్, విజయ్ కుమార్,జిమ్మిడి అనుదీప్, రాజేశ్వరరావు,బాలాజీ, గడప రాజేష్, అన్వర్ పాషా, సుధాకర్ ఉద్యోగస్థులు తదితరులు పాల్గొన్నారు.





# కొత్తపేట జిపిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన - సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్


**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 28.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక వడ్డెర కాలనిలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా వడ్డెర కాలనిలో పోరిక బలరాం నాయక్ ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సీసీ రోడ్ నిర్మాణానికి సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ శంకుస్థాపన చేశారు. కాలనీ వాసుల 30 ఏండ్ల రోడ్డు కోసం ఎదురు చూపులు నెరవేరడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసి మండల అధ్యక్షులు వార్డు సభ్యులు బొమ్మ కంటి రాంబాబు,భూక్య సాలుకు కిషన్,చల్లా సురేష్,పెనుగొండ పుల్లయ్య,చల్లా వెంకయ్య,పుల్లూరు బాలరాజు,చల్లా రాజు,పెనుగొండ వెంకటేశ్వర్లు,చల్లా రవి,పెనుగొండ నరేష్,పెనుగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అలిగేరులో ప్రమాదవశాత్తు పడి గొర్ల కాపరి మృతి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్**ం మండలంలోని అలిగేటి వాగులో ప్రమాదవశాత్తు పడి గొర్ల కాపరి పొనక రాములు(55) మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు శుక్రవారం గొర్లు కాసేందుకు వెళ్లి గొర్లను అలిగేరును దాటించే క్రమంలో గొర్లతోపాటు ఈదుకుంటూ అవతలి ఒడ్డుకు వెళ్దామని క్రమంలో ప్రమాదవశాత్తు మృత్యువాత పడినట్లు తెలిసింది. మృతుడు మండలంలో రామచంద్రపురం పంచాయతీకి చెందిన చింతోని గుంపు గ్రామ నివాసి,ఇతనికి ఇద్దరు కుమారులు,కూతురు ఉన్నట్లు సమాచారం. మృతుడు బంధువుల పిర్యాదు మేరకు



# సుల్తానాబాద్ లో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్

**సుల్తానాబాద్ మార్చి-28 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తొంభై తొమ్మిది రోజుల యాక్షన్ ప్లాన్ ఏడవ వార్డులో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లు పాల్గొని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. స్థానిక ప్రజలు కూడా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. పట్టణ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజ మల్లయ్య, కందునూరి సమతా కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, బాకం సాయికుమార్, ఉట్ల వరప్రసాద్, చింతల రాజు, టీకే ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..






# అందని నీరు ఎండుతున్న పైరు

## తలాపునే గోదారి గలగలలు అయినా రైతులకు తిప్పలు

**నంగునూర్ నేషనలిస్ట్ వాయిస్,,**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో రైతుల ఆవేదన రోజురోజుకూ పెరుగుతోంది. ఎండలు తీవ్రరూపం దాల్చడంతో పంటలకు అవసరమైన సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పంట చివరి దశలో నీరు అత్యవసరంగా ఉండగా, ప్రస్తుతం నీటి కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే చెక్‌డ్యాంలు పూర్తిగా అడుగంటిపోయాయి. బావులు, బోర్లు కూడా నీటి మట్టం గణనీయంగా పడిపోవడంతో రైతులు వంతుల వారీగా నీటిని వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పంటలకు సమయానికి తడులు అందించడం కష్టంగా మారింది. ఒక వైపు పచ్చగా మెరిసే వరిగొలుసుల పొలాలు కనిపిస్తుండగా, మరోవైపు నీరు అందక ఎండిపోయిన పైరు రైతుల దుస్థితిని స్పష్టంగా తెలియజేస్తోంది. బద్దిపడగ గ్రామానికి చెందిన రైతు తప్పేట పరుశరాములు తనకున్న ఎకరం రెండు గుంటల భూమిలో అద్దెకరం వరి సాగు చేస్తున్నారు. చేతికొచ్చిన పంట నీరు లేక ఎండిపోతుండటంతో ఆయన తీవ్రంగా కలత చెందుతున్నారు. ట్రాక్టర్ సహాయంతో వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని తెచ్చి పంటను కాపాడేందుకు శ్రమిస్తున్నా పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. చేతికొచ్చిన పంటను నిలబెట్టుకోవడానికి పడుతున్న కష్టం వర్ణనాతీతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, గ్రామం సమీపంగా ప్రవహించే కాల్వ ద్వారా పంట పొలాలకు నీరు అందించాలనే ఉద్దేశంతో గతంలో భూసేకరణ చేపట్టారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వగా, మరికొందరికి నష్టపరిహారం చెల్లించి భూసేకరణ పూర్తి చేశారు. అయితే అనంతరం కాల్వ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రస్తుతం యాసంగి పంటల సమయంలో బోరుబావులు ఎండిపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి ట్రాక్టర్ల ద్వారా నీటిని తరలిస్తూ అత్యవసర చర్యలు చేపడుతున్నారు. తలాపునే గోదావరి గలగలలాడుతున్నా రైతులకు మాత్రం నీటి కొరత తీరకపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కాల్వ నిర్మాణాలను పూర్తి చేసి సాగునీరు అందించాలని రైతులు వేడుకుంటున్నారు. లేకపోతే భారీ పంట నష్టం తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.







# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం ఏఐటియుసి ఆధ్వర్యంలో రుద్రంపూర్ లో 'సేవ్ సింగరేణి' భారీ బైక్ ర్యాలీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 28.**

కొత్తగూడెం సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న 'సేవ్ సింగరేణి జాతా'లో భాగంగా రుద్రంపూర్ ప్రాంతంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది కార్మికులు పాల్గొన్న ఈ ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ లు ప్రసంగిస్తూ యాజమాన్య తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతు సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే నూతన బొగ్గు బ్లాకులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పడుతున్న ఆదాయపు పన్ను భారాన్ని కోల్ ఇండియా తరహాలో కంపెనీయే భరించాలని, లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డును కొనసాగించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ కమిటీ ఒప్పందాలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. శాసనసభలో సింగరేణి కార్మికుల గొంతుకగా నిలిచిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీరును కొనియాడారు. సింగరేణి మనుగడ కోసం, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కునంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. కార్మికుల పక్షాన ఆయన చేస్తున్న పోరాటాన్ని ఆయన వివరించారు. మార్చి 30న ముగియనున్న ఈ జాతాలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఏకమై తమ హక్కులను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతు కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ అన్-ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లకు, వివిధ కారణాలతో ఆగిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై-పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, ఎన్-1 సర్క్యులర్‌ను రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, లేదంటే సింగరేణి వ్యాప్తంగా కార్మిక గర్జన తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జాతాను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ లు వీరభద్రం, వై వి రావు, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, గట్టయ్య, సందేబోయిన శ్రీనివాస్, నాగేశ్వరరావు, రాము, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, ఎంఆర్కె ప్రసాద్, కమల్, మధు కృష్ణ, రాజేశ్వరరావు, సాంబమూర్తి, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.






# కార్టూన్లతో సమరం: హుజురాబాద్ డంపింగ్ యార్డ్‌పై అంతర్జాతీయ కార్టూనిస్ట్ కొండా రవి ప్రసాద్ వినూత్న ప్రదర్శన

### కళాకారుడిగా నా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై స్పందించడం నా బాధ్యత: కొండా రవి ప్రసాద్

### చైతన్యవంతమైన కార్టూన్లతో డంపింగ్ యార్డ్ దుష్ప్రభావాల వివరణ - మహిళలు, స్థానికుల భారీ స్పందన

**హుజురాబాద్ మార్చి 28 నేషనలిస్ట్ వాయిస్**

హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి వద్ద ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటం మరో మలుపు తిరిగింది. ఈ ప్రతిపాదన వల్ల కలిగే పర్యావరణ మరియు ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ కార్టూనిస్ట్ కొండా రవి ప్రసాద్ వినూత్న రీతిలో కార్టూన్ల ప్రదర్శనను నిర్వహించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా కొండా రవి ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ క్రింది కీలక అంశాలను పంచుకున్నారు:

**కార్టూన్ల ద్వారా చైతన్యం:**

డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల గాలి, నీరు, భూమి ఏ విధంగా కలుషితం అవుతాయో, సామాన్య ప్రజలు ఏ రకమైన భయంకరమైన వ్యాధుల బారిన పడతారో తన కార్టూన్ల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. మాటల కంటే చిత్రాలు వేగంగా ప్రజల మనసుల్లోకి వెళ్తాయని, అందుకే ఈ వినూత్న ప్రదర్శనను చేపట్టినట్లు ఆయన తెలిపారు. డంపింగ్ యార్డ్ వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రతిబింబించేలా ఆయన గీసిన కార్టూన్లు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశాయి.

**కళాకారుడి సామాజిక బాధ్యత:**

తన సొంత ప్రాంతానికి, తన ప్రజలకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఒక కళాకారుడిగా




మౌనంగా ఉండలేనని రవి ప్రసాద్ స్పష్టం చేశారు. సమస్య తీవ్రతను ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులకు అర్థమయ్యేలా చెప్పడం తన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం కంటే ప్రాజెక్టులు ముఖ్యం కాదని, హుజురాబాద్ ప్రాంత ప్రజల గోడును ప్రభుత్వం వినాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ప్రజల అభినందనలు:**

ప్రదర్శనలో ఉంచిన ప్రతి కార్టూన్ సమస్య యొక్క లోతును వివరిస్తూ ఉండటంతో హాజరైన వారందరూ కొండా రవి ప్రసాద్ గారిని అభినందించారు. నిరసనను కేవలం నినాదాలకే పరిమితం చేయకుండా, ఇలాంటి సృజనాత్మక పద్ధతుల ద్వారా ప్రజలను చైతన్యపరచడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని అందరూ ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.ముగింపుఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొని కొండా రవి ప్రసాద్ గీసిన చిత్రాలను ఆసక్తిగా తిలకించారు. ఈ పోరాటంలో కళాకారుల భాగస్వామ్యం ప్రజలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని నాయకులు తెలిపారు.

# పాత పద్ధతిలో మెడికల్ బోర్డును నిర్వహించాలి

### అంబేత్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందచేసిన కార్మికులు

### అసెంబ్లీలో డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై అభ్యంతరం

### ఏఐటియుసి ఆధ్వర్యంలో పివికే5 గనిలో నల్ల రిబ్బన్లతో వినూత్న నిరసన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 28.**

కొత్తగూడెం కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టీయుసి నాయకులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట దొంగ నిరసన దీక్షలు చేస్తుందని ఏఐటియుసి అనుబంధం సింగరేణి కాలనీ, వర్కర్స్ యూనియన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులపై చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో పివికే 5 గని కార్మికులు వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వనకి నిరసనసెగ తగిలే విధంగా నల్ల రిబ్బన్లు మొఖానికి కట్టుకుని ప్లే కార్డ్స్ తో నిరసన తెలిపారు. అనంతరం అంబేత్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందచేశారు. సింగరేణి కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా సింగరేణి కార్మికుల కుటుంబల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల మెడికల్ అన్ ఫిట్ వల్ల సింగరేణిపై ఆర్థిక భారం పడిందని అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. సింగరేణి కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టీయుసి నాయకులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట దొంగ నిరసన దీక్షలు చేపట్టడం హాస్యాస్పదమని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్మికులకు పాత పద్ధతిలో మెడికల్ బోర్డును నిర్వహించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ లో విధులు నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్స్ ను సర్ఫేస్ కన్వర్షన్ చేసి ఏరియాలో ఖాళీలు భర్తీ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, పివికే 5 పిట్ కార్యదర్శి భుక్య రమేష్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, అసిస్టెంట్ ఫిట్ సందీప్ సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్ మహేష్, సుమన్, కుమార్ రావు, జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ సంజీవ్, సుభాష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్ష్మణ్ జాయింట్ సెక్రెటరీ దేవ సింగ్, గణేష్,నరేష్, ఫక్రుద్దీన్, శివ, వినోద్,సురేష్,



# జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కోరుతూ ఏప్రిల్ 6న చలో మంచిర్యాల

**జన్నారం 28 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

జన్నారంలో నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ శుక్రవారంమంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ లో వివిధ పార్టీలు ప్రజా సంఘాలు సామాజిక వేత్తలు మేధావులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా జన్నారం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలకు,వ్యాపారస్తులకు విద్యార్థి,యువకులకు అబివృద్ధి ఏ విధంగా చెందుతుందనీ,అనేక అంశాలపై వివరించారు అదేవిధంగా రిటైడ్ ఉద్యోగులు జన్నారం డెవలప్ మెంట్ అధ్యక్షులు శ్రీరాముల కొండయ్య మాట్లాడుతూ టైగర్ జోన్ ఏర్పడక ముందు,తరువాత జన్నారం మండల ప్రజల పరిస్థితులు ఏ విధంగా ఉందో పూర్తిగా వివరించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారం అశోక్ మాట్లాడుతూఅసెంబ్లీ నియోజకవర్గం కావాలంటే ప్రతి ఒక్కరు ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. లేకుంటే భవిష్యత్ లో జన్నారమే కనుమరుగయే పరిస్తితి ఉందన్నారు. అదేవిధంగా సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి పవార్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులందరం ఉద్యమాలలో పాల్గొంటామని,గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేస్తామని, ప్రత్యేక్షంగా ఉద్యమాలలో పాల్గొంటామని అన్నారు.వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొంతల లక్ష్మణ్ మాట్లాడుతు టైగర్ జోన్ ఏర్పడి మా వృత్తినే దెబ్బ తీసిందని,పనులు లేక పస్తులు ఉండే పరిస్తితి వచ్చిందని అన్నారు. మహేంద్రసంఘం మండల కార్యదర్శి కోడిజుట్టు రాజన్న మాట్లాడుతు తమ కులం వెదురు బొంగు పై అడవి ఉత్పతులపై ఆధారపడి జీవిస్తే అసలు వృత్తే కనుమరుగు అయే పరిస్తితి ఉందని అన్నారు.సీపీఎం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న మాట్లాడుతు ఏది ఏమైన ఉద్యమాల ద్వారానే అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడుతుందని అన్నారు.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా మాట్లాడుతు టైగర్ జోన్ పేరుతో అడవిని నమ్ముకొని ఉన్న ఆదివాసులదర్ని అడవి నుండి తరుముతున్నారని, కనీసం వారికి జీవనోపాధి లేకుండ పోయిందని అన్నారు. మహిళా సంఘం నాయకురాలు జయ మాట్లాడుతూ పోరాటంలో మహిళలను అందర్నీ దించుతామని అన్నారు.సామాజిక కార్యకర్తలు కొండపల్లి మహేష్ మామిడి విజయ్ రిటైడ్ ఉద్యోగుల సంఘం మండల ఉపాధ్యక్షులు కూకటికారి బుచ్చన్న మాట్లాడుతు...రిటైడ్ ఉద్యోగులందరు ఈ పోరాటంలో పాల్గొంటామని అన్నారు. సీఐటీయూ నాయకులు దాసండ్ల రాజన్న అంబటి లక్ష్మణ్ లు తదితరులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు చెప్పుతూ ఉద్యమాలు చేయాలని అందులో ముందు ఉంటామని తెలిపారు.అదేవిధంగా ఏప్రిల్ మొదటి వారంలో జన్నారం మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులతో సమావేశం ఉంటుందని సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ వివరించారు.ఏప్రిల్ 6న పెద్ద ఎత్తున అన్ని వర్గాల






ప్రజలు కలిసి రావాలని కోరారు. జన్నారం మండల ప్రజలు ప్రతి ఒక్కరు స్మార్ట్ పోన్ లలో,పేస్ బుక్,ట్విట్టర్,వాట్సఫ్ ఇన్స్టాగ్రామ్,స్టేటస్ లో జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అందరు పెట్టుకోవాలని గవ్వల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. నాయకులు దాసండ్ల రాజన్న అంబటి లక్ష్మణ్ లు తదితరులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు చెప్పుతూ ఉద్యమాలు చేయాలని అందులో ముందు ఉంటామని తెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ మొదటి వారంలో జన్నారం మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులతో సమావేశం ఉంటుందని సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ వివరించారు. ఏప్రిల్ 6న పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కోరారు. జన్నారం మండల ప్రజలు ప్రతి ఒక్కరు స్మార్ట్ పోన్ లలో,పేస్ బుక్,ట్విట్టర్,వాట్సఫ్ ఇన్స్టాగ్రామ్,స్టేటస్ లో జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని అందరు పెట్టుకోవాలని గవ్వల శ్రీకాంత్ పిలుపునిచ్చారు.

# శ్రీ రామ నవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమము

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లానేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 28.**

కొత్తగూడెం నియోజకవర్గం కూలీ లైన్ అయ్యప్ప ఆటో మొబైల్ సెంటర్ నందు శ్రీ రామ నవమి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమము ఏర్పాట్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమములో అన్నదాన కార్యక్రమము ఏర్పాట్ చేసిన కిషోర్,దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ రామ నవమి రోజు అన్నదాన కార్యక్రమము ఏర్పాట్ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆ రాములవారి దయ ప్రతి ఒక్కరి మీద ఉండాలని శ్రీ రాముడిని నమ్ముకున్న వారికి కోరుకున్న వారికి కొంగుబంగారమై కోరుకున్న కోరికలు నెరవేరతాయని రాముడు దయ ప్రతి ఒక్క కుటుంబంపై ఉండాలని అందరూ కూడా నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో పిల్ల పాపాలతో ఆనందంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమములో: కిషోర్,దుర్గ ప్రసాద్,వేణు,పవన్,రాహుల్, వర్ధన్,అభి,సిద్దు,శంకర్,సాయి,పవన్ కుమార్ మరియు మహిళలు పాల్గొన్నారు



# శ్రీరామనవమి సందర్భంగా భక్త మార్కండేయ నాటకం

## ప్రజలను మంత్రముగ్ధులు చేసిన కళాకారులు

### ప్రాచీన కలలు అంతరించిపోతున్న వేళ యువతరానికి ఈ నాటిక మేలుకొలుపు

**వెల్గటూర్,మార్చి28 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని రాంనూరు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ముందర భక్త మార్కండేయ నాటకాన్ని గ్రామ కళాకారులు బిడారి మల్లేష్ మార్కండేయుడు పాత్రగా,బిడారి వెంకయ్య మృకండు మహా ఋషి పాత్రగా,కుదారి రాజనర్సు యమధర్మరాజు పాత్రగా,అయితే బాపు శివుని పాత్రగా, కండ్లే జగన్ పార్వతి దేవి పాత్రగా,మారేడుపల్లి గ్రామానికి చెందిన మరాటి లింగయ్య మరుద్వతీ పాత్రగా, చెగ్గం గ్రామానికి చీకట్ల మల్లేష్ అనసూయ పాత్ర గా, రచ్చపల్లి గ్రామానికి చెందిన సొల్లు వెంకటేష్ మంత్రి పాత్రగా కళాకారులు నటించారు. ఈ కథ నేపథ్యం 16 పదహారేళ్ళ వయసుకే మరణం తప్పదు అన్న విధిరాతను, ఆ విధిరాత ను శివ భక్తితో జయించిన మార్కండేయుని కథను కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. మార్కండేయుడు యముడు నీ ఎదిరించి శివుని అనుగ్రహంతో చిరంజీవిగా మారడం ఈ నాటకంలో ప్రధానాంశం. ఈ భక్తి రస ప్రదర్శన గ్రామ ప్రజలు భక్తి సామరస్యం పెరుగుతుందని కళాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అయిత తిరుపతి, ఉప సర్పంచ్ ఎంబడి మహేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిడారి భూమయ్య, ముత్తునూరు సర్పంచ్ కుషన పెల్లి లక్ష్మీ పోచమల్లు , వివిధ గ్రామాల ప్రజలు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్నీ విజయవంతం చేశారు.




# కిషన్ రావుపేటలో వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన

**వెలుగటూర్ మార్చి28 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న శైలేందర్ రెడ్డికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.అనంతరం పిట్టల లక్ష్మణ్, వీరేశం వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ల తిరుపతి,వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, మాజీ ఎంపిటిసి మాచర్ల రాజేందర్, ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు,కోటిలింగాల దేవస్థాన చైర్మన్ పూదరి రమేష్,మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు దుంపటి సత్యం,మన్నే జితేందర్, ఉపసర్పంచ్ తనుగుల విజయ్,కొత్తపల్లి రాజు,కుమ్మరి వెంకటేష్,ప్రసాద్,నేరెళ్ళ బుచ్చయ్య పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం అధ్యక్షులు గా రాజయ్య

**వెల్గటూర్ మార్చి28 (నేషనలిస్ట్ వాయిస్నేషనలిస్ట్ వాయిస)**

వెల్గటూర్ మండల గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం ఎన్నికలు శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిమల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టారు.గౌరవ అధ్యక్షులుగా రెడ్డపాక శంకరయ్య అధ్యక్షులుగా గాజుల రాజయ్య ఉపాధ్యక్షులు మ్యాకల పోచయ్య, ప్రధాన కార్యదర్శి ఆరేల్లి సత్యం సహాయ కార్యదర్శి ఎనగందుల లచ్చయ్య, కోశాధికారి ఆంజనేయులు ప్రచార కార్యదర్శి కుప్పపల్లి భూమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ మోకేనపల్లి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదే విధంగా మరో 14 మందిని కమిటీ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి మల్లేశం తెలిపారు.



# పదవ తరగతి పరీక్ష కేంద్రం ను తనిఖీ చేసిన సీఐ రాంనర్సింహారెడ్డి

**వెల్గటూర్ మార్చ్28 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలములోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ధర్మపురి సిఐ ఎ. రాంనర్సింహరెడ్డి తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీ, కుమ్మరిపల్లి గ్రామం పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, భద్రతా ఏర్పాట్లు మరియు విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను సమీక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని భద్రతా సిబ్బందికి తగు సూచనలు చేసారు. ఇట్టి కార్యక్రమంలో పి.ఉదయ్ కుమార్,ఎస్సై అఫ్ పోలీస్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# బీరప్పగడ్డలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి మార్చి 28**

బీరప్పగడ్డకు చెందిన బొమ్మాజీ లక్ష్మణ్ ఇటీవల మరణించగా, వారి నివాసానికి స్థానిక నాయకుడు ఇర్షాద్ ఖాన్ ఉప్పల్ ఖాన్ శనివారం నాడు వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బొమ్మాజీ లక్ష్మణ్ ఉప్పల్ ఖాన్ టీం సభ్యుడు లడ్డూ రాజ్ తండ్రి.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ తల్లి, చెల్లెలు మరియు ఇతర కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మణ్ గారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అలాగే ఈ కష్ట సమయంలో కుటుంబానికి ధైర్యం చెప్పి, అంత్యక్రియల ఖర్చులకు తన వంతు సహాయం అందజేశారు.



# అరైవ్ అలైవ్‘ అవగాహన కార్యక్రమం

**సుల్తానాబాద్ మార్చి-28 నేషనలిస్ట్ వాయిస్**

అరైవ్ అలైవ్‘ ప్రచారంలో భాగంగా, సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మోటార్ సైకిల్ నడిపే వారికి, ఆటో డ్రైవర్లకు ప్రయాణికులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి రాత్రి వేళల్లో తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే మరణాలు సంభవిస్తాయని, మద్యం తాగి వాహనాలు నడపద్దని అన్నారు. మద్యం తాగి వాహనం నడిపి ప్రాణాలు కోల్పోకుండా, క్షేమంగా ఇంటికి చేరుకునేలా చూడడం అన్నారు.తనిఖీలు జరిమాణాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెంచి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వంటివి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..






# మనీ కొట్టు ఇల్లు కట్టు అనే తత్వంలో ఎమ్మార్వో ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ శ్రీనగర్

## అక్రమ కట్టడాల వెనుక అధికారులు, నిద్రమత్తులో తేలుతున్నారు

## శ్రీనగర్ కాలనీలో బహుళ అంతస్తులు కట్టడాల వెనుక ముఖ్య పాత్ర శ్రీనగర్ పంచాయతీ సెక్రటరీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 28**

లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ లోపరిసరాల్లోని గిరిజన ప్రాంతాలు ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతున్నాయి. గిరిజనుల హక్కులను రక్షించాల్సిన 1/70 చట్టం, ఐటిడిఏ నిబంధనలు ఇక్కడ కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. కళ్ళముందే భారీ బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా, ఎమ్మార్వో ఆఫీస్ వెళ్లే దారిలో బహుళ అంతస్తు నిద్రమత్తు వీడని ఎమ్మార్వో అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక భారీ స్థాయిలో అవినీతి హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూములు కొనడం లేదా భారీ కట్టడాలు చేపట్టడంపై కఠినమైన నిషేధాలు ఉన్నాయి. కానీ, కొందరు బడా వ్యాపారస్తులు గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, బినామీ పేర్లతో భూములను ఆక్రమించి కోట్లాది రూపాయల విలువైన వాణిజ్య సముదాయాలను, అపార్ట్మెంట్లను నిర్మిస్తున్నారు. కేవలం పైస్థాయి ఒత్తిళ్లతోనే ఈ అక్రమ సామ్రాజ్యం విస్తరిస్తోంది. స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఐటిడిఏ అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ఉల్లంఘనలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వాల్సింది పోయి, వాటికి మౌలిక వసతులు కల్పించడంలో చూపిస్తున్న ఉత్సాహం వెనుక ఉన్న మతలబు ఏమిటని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మరోవైపు, ఎన్నికల సమయంలో గిరిజన హక్కుల గురించి గొంతు చించుకునే ప్రజాప్రతినిధులు, ఈ అక్రమ నిర్మాణాల విషయంలో మౌనం వహించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనంగా నిలుస్తోంది. వీరి అండదండలు లేనిదే ఇంతటి భారీ నిర్మాణాలు సాధ్యం కాదన్నది బహిరంగ రహస్యం. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవనాల వల్ల డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. భవిష్యత్తులో వరదలు సంభవిస్తే ఈ ప్రాంతం జలమయం అయ్యే ప్రమాదం ఉంది. గిరిజనుల భూములను, వారి సంస్కృతిని కాపాడాల్సిన రాజ్యాంగ విహిత చట్టాలు ఇక్కడ తుంగలో తొక్కబడుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణా కమిటీని ఏర్పాటు చేసి, లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీలో ఏజెన్సీ పరిధిలో గత ఐదేళ్లలో నిర్మించిన అన్ని బహుళ అంతస్తుల భవనాల అనుమతులను తనిఖీ చేయాలి. అక్రమంగా నిర్మించిన వాటిని తక్షణమే కూల్చివేయడమే కాకుండా, సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజన గర్జన తప్పదని గిరిజన సంఘాల నాయకులు పలు




# అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మద్దుల గోపాల్ రెడ్డి

**వెల్గటూర్ మార్చి28 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషనరావు పెట్ గ్రామంలో ఈ రోజు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలా దైవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరం అని స్త్రీ శక్తి ఆదిశక్తి అని సృష్టిలో సమస్త మానవాళికి ,జీవకోటికి ప్రాణాధారం అయిన తల్లిని పూజిస్తే సకల శుభాలు అందిస్తుంది అని అందుకే ప్రతి గ్రామంలో అమ్మవారిని గ్రామ దేవతగా ప్రతిష్టించి పూజిస్తారని ఈ కలియుగం లో కలి యొక్క దుష్ప్రభావాలు తొలిగించే సుగమైన మార్గం భక్తి మార్గం మాత్రమే అని అన్నారు. ఇలా గ్రామం మొత్తం అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం చేసుకోవడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్, ఉప సర్పంచ్ సత్యం, మాజీ ఎంపిటిసి మాచర్ల రాజేందర్, కోటిలింగాల దేవాలయ చైర్మన్ పూదరి రమేష్, గూడ రాంరెడ్డి, కొంగల రాజేందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, గొడిసెలపేట్ గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్,గ్రామశాఖా అధ్యక్షులు సత్యం,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల లక్ష్మణ్,మరియు సంఘ సభ్యులు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలపై సోలార్ ప్యానల్ లను వినియోగించుకోవాలి

## వరంగల్, మహబూబాబాద్, ములుగు జిల్లాల ఉన్నతాధికారి గంధం రాజేందర్

**నెక్కొండ 28 మార్చి నేషనలిస్ట్ వాయిస్**



ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలపై సోలార్ ప్యానల్ లను వినియోగించుకోవాలని వరంగల్, మహబూబాబాద్, ములుగు జిల్లాల ఉన్నతాధికారి గంధం రాజేందర్ (టిజిఆర్ఈడిసిఓ) అన్నారు. విద్యుత్ పై ప్రజలలో ఉన్న అపోహలను నమ్మకుండా, నిజాలను తెలుసుకుని వినియోగం పెంచుకోవాలని అన్నారు. సోలార్ ప్యానెల్స్ వర్షం పడుతున్న, మబ్బుల్లో కూడా కొంత మేర విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. సోలార్ సిస్టమ్ ప్రారంభంలో ఖర్చుతో కూడుకున్నప్పటికీ, కొన్ని సంవత్సరాలలో పెట్టుబడి తిరిగి వస్తుందని, దీర్ఘకాలంలో ఇది లాభదాయకమని చెప్పారు. ప్యానెల్స్‌కు ఎక్కువ మెయింటెనెన్స్ అవసరం లేదని, సాధారణంగా శుభ్రపరిచితే సరిపోతుందని తెలిపారు. చిన్న ఇళ్లకు కూడా సోలార్ సిస్టమ్స్ అందుబాటులో ఉన్నాయని, ఇంటి అవసరానికి అనుగుణంగా ఎంపిక చేసుకోవచ్చని అన్నారు. మంచి నాణ్యత గల ప్యానెల్స్ దీర్ఘకాలం పనిచేస్తాయని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీలను వినియోగించుకుని, నమ్మకమైన సంస్థల ద్వారా ఇన్‌స్టాలేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ రేణుక వీరన్న

**నెక్కొండ 28 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

నెక్కొండ మండలంలోని రామన్న కుంట తండ గ్రామ పంచాయతీ లో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో 5 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గుగులోతు రేణుక వీరన్న కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలమ్మ వార్డు సభ్యులు శివాని హరి భూషణ్, అనిత భాస్కర్, స్వప్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# జర్నలిస్టుల సంక్షేమంలో ఎప్పుడూ ముందున్నా

**విజయవాడ,మార్చి 28 నేషనలిస్ట్ వాయిస్**

జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడడంలో తానే ముందున్నానని, ఉమ్మడి ఎపిలో అయినా, విభజిత ఎపిలో అయినా అనేక సంక్షేమ చర్యలు చేపట్టామని సిఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాల ప్రారంభ కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందని అన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి, ఇతరుల వ్యక్తిత్వ హననం చేయడానికే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. దీనిని ఎలా నియంత్రించాలో, ప్రజలను ఎలా చైతన్యపరచాలో మనమందరం ఆలోచించాలి. రాబోయే ఒకటి రెండేళ్లలో 3వ స్థానానికి, 2038 నాటికి 2వ స్థానానికి, 2047 లేదా 2050 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఎదిగే అవకాశముందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

**హైదరాబాద్,మార్చి 28 నేషనలిస్ట్ వాయిస్**

ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌నుతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. బీఆర్ఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది.

# పిల్లలకు పౌష్టిక ఆహారం అంగన్వాడీలోనే లభిస్తుంది

## - రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం

## - అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసనం

## అక్షర అబ్యాసం.. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం

**ఇబ్రహీంపట్నం, 28 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, పిల్లలకు పౌష్టిక ఆహారం అంగన్వాడీలోనే లభిస్తుందాని రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం అన్నారు. ఈ మేరకు శనివారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలోని అంగన్వాడీ మూడవ కేంద్రం వద్ద పిల్లలకు అన్నప్రాసన, అక్షర అబ్యాసం.. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం హాజరైయ్యారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ టీచర్ మచ్చ సువర్ణ ఆధ్వర్యంలో పిల్లలకు అన్నప్రాసన, అక్షర అబ్యాసం.. కార్యక్రమం నిర్వహించారు. అలాగే అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లలకు పౌష్టిక ఆహారం అంగన్వాడీలోనే లభిస్తుందాని తెలిపారు. కాబట్టి రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీకి పంపించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో శ్రేష్ఠమైన పాలు, గుడ్లు, పౌష్టిక ఆహారం అందజేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోదాల శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు రావుల ప్రవీణ్ పాశం నర్సింహా, చిన్నెల్లి శిరీష లింగస్వామి, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, సూర్యోదయ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెం మండలం: లో కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## ఏవి ఎస్పీ అధ్యక్షుడు సోందే మల్లు దొర డిమాండ్...?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 28.**

దుమ్ముగూడెం సున్నం బట్టి గ్రామానికి చెందిన బత్తుల ప్రశాంత్ (ఓసి)కాపు ను గోవిందపురం గ్రామానికి చెందిన తెల్లం ధనలక్ష్మి (స్ టి)కోయ కులాంతర వివాహం చేసుకొని గత సంవత్సరం నుండి సున్నం బట్టి గ్రామంలో జీవనం సాగిస్తున్నారు అట్టి బాధితురాలు దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ అట్టి వారిని సున్నం బట్టి గ్రామ పెద్దలు అని చెప్పుకునే 1. నల్లగొర్ల ప్రభాకర్ 2. నల్లగొర్ల దుర్గయ్య 3. నల్లగొర్ల రవి 4. ధనియాకుల వెంకన్న బాబు 5. కొండ కృష్ణ బాబు.బిసిలు కులం మధ్యలో పిలిచి కులాంతర వివాహం చేసుకొని ఎన్ని రోజులు ఈ గ్రామాల్లో ఉంటారు అంటూ కోయ దానివైన నువ్వు నిన్ను చేసుకున్న నీ భర్త కోయ కులానికి చెందిన వాడు అవుతాడని కులం తప్పు కట్టరా అంటూ కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ దౌర్జన్యం చేశారని ధనలక్ష్మి ఆరోపించారు ఎస్టి అమ్మాయి ధనలక్ష్మి మాకు కొంత సమయం కావాలి మేము కులం తప్పు కడతాం అని చెప్పిన అట్టి పెద్ద మనుషులు నువ్వు ఎవరు చెప్పడానికి కోయ ముండావి నీకు మాట్లాడే రైట్స్ లేవు అంటూ అంటరాని కోయ కులానికి చెందిన దానిని తీసుకొచ్చి ఉన్నావు కాబట్టి ఆ గ్రామంలో ఉన్నా ఇప్పటి రూల్ ప్రకారం షెడ్యూల్ స్ టి తెగకు చెందిన ఆడవాళ్ళు గిరిజనేతర్లను పెళ్లిళ్లు చేసుకుంటే కులం తప్పు కట్టాల్సిందే అంటూ రెండు రోజుల నుండి ధనలక్ష్మి పై ఆమే కుటుంబం పై గొడవ చేస్తూ కోయదారి చేసుకున్న మీ కుటుంబం ఈ గ్రామంలో ఉండొద్దు అంటూ గ్రామం నుండి బహిష్కరిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఇష్టం వచ్చినట్టు కులం పేరుతో దూషిస్తున్న అట్టి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఏవి ఎస్పీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏవిఎస్పీ జిల్లా అధ్యక్షుడు సోందె మల్లుదొర ఆదివాసి నాయకులు తెల్లం హరికృష్ణ తెల్లం భీమరాజు సోయం నరసింహారావు సవలం భద్రయ్య తదితర ఆదివాసి యు వత



# పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులు

**నెక్కొండ 28 మార్చి నేషనలిస్ట్ వాయిస్నేషనలిస్ట్ వాయిస**

నెక్కొండ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాహేల తన్వీర్, డాక్టర్ సుమన్ ఆధ్వర్యంలో పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరము (ఎన్ ఎస్ వి క్యాంపు) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ డిప్యూటీ డి ఏం హెచ్ ఓ ప్రకాష్ తో పాటు శస్త్ర చికిత్స వైద్యులు కృష్ణారావు (ఎన్ ఎస్ వి), డాక్టర్ కె విజయ్ కుమార్, పోహ్మన్, డాక్టర్ అర్చన, అలంకాని పేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ పాల్గొన్నారు. ఈ చికిత్సలో 11 మంది పురుషులకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ వరమ్మ , హెల్త్ అసిస్టెంట్ రవిచందర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ అర్చన, భాస్కర్, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేశం, ఏ ఎన్ ఏం లు సరిత, రజిత, స్వప్న, బాబు, శ్రీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656